ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
16
గురువారం 4 జనవరి 2018
బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 15



సబ్‌కలెక్టర్ సత్పతి బాధ్యతల స్వీకారం నేడు



భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా నియమితులైన పమేలా సత్పతి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మంగళవారం జరిగిన ఐఏఎస్‌ల బదిలీల్లో.. సత్పతి భద్రాచలం సబ్ కలెక్టర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. గురువారం ఉదయం సీతారామచంద్రులను దర్శించుకుంటారు. అనంతరం 9.35గంటలకు బాధ్యతలు స్వీకరిస్తారు.

- భద్రాచలం



ప్రమాదానికి గురైన వ్యానుఇదే..

ఆగిఉన్న వ్యానును ఢీకొట్టిన టిప్పర్

- ముగ్గురిమృతి.. ఆరుగురికి తీవ్రగాయాలు
- అశ్వాపురం మండలం మొండికుంట వద్ద ఘటన
- మృతులు, క్షతగాత్రులు ఏపీకి చెందిన వారు..

6

అంగన్‌వాడీ ఆగమాగం

ఆంధ్రజ్యోతి పరిశీలన

- నిర్వహణలో లోపాలెన్నో
- 754 కేంద్రాలకే సొంత భవనాలు..
- సమయం పాటించని సిబ్బంది
- చిన్నారులకు అందని మెనూ
- అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం

మాతాశిశు సంరక్షణే లక్ష్యంగా.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ 'ఆగమాగం'గా తయారైంది. ఫలితంగా సర్కారు లక్ష్యం నీరుగారుతోంది. సొంతభవనాల్లేని కేంద్రాలు... అమలు కాని నిబంధలు... సమయం పాటించని సిబ్బంది.. ఇలా ఎన్నో కారణాలు వ్యవస్థకు ప్రతిబంధకాలుగా మారాయి. జిల్లాలో 11ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,434 ప్రధాన అంగన్‌వాడీలు, 626 మినీ అంగన్‌వాడీలుండగా... 754 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. దీంతో పాటు కానరాని కనీస వసతులు... చిన్నారులకు సక్రమంగా అందని మెనూ.. పెరిగిన సామగ్రి ధరలు లాంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఫలితంగా అంగన్‌వాడీ వ్యవస్థ కుదేలయ్యేపరిస్థితి కనిపిస్తోంది. దీనంతటికి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- కొత్తగూడెం టౌన్

14





జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులు	11
ప్రధాన అంగన్‌వాడీలు	1,434
మినీ అంగన్‌వాడీలు	626
సొంత భవనాలున్నవి	754
ఏడు నెలల వయస్సున్న పిల్లలు	9,833
ఏడు నెలల నుంచి ఏడాది వారు	9,483
ఏడాది నుంచి మూడేళ్లలోపువారు	25,724మంది
మూడేళ్ల నుంచి ఆరేళ్ల వయస్సున్న విద్యార్థులు	32,223మంది
మొత్తం చిన్నారులు	77,263మంది





జిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న తమ్మినేని

భావస్వేచ్ఛ లేకుండాపోయింది

- పాలనలో అక్కడ మోదీ.. ఇక్కడ కేసీఆర్ విఫలం
- దేశంలో నోట్ల రద్దు.. పెద్ద కుంభకోణం
- 25న ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ ఏర్పాటు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

అట్టహాసంగా జిల్లా మహాసభలు ప్రారంభం

నేడు ముగింపు

14

ఓపెన్‌కాస్టులపై సమరభేరి

- మన్యంలో ఏకమైన విపక్షాలు, ప్రజాసంఘాలు
- రేపు గుండాలలో సదస్సు

3

'అటవీ పంట' సంగతేంటి..?

- తునికాకు టెండర్ల నిర్వహణలో జాప్యం
- ప్రతి ఏటా డిసెంబర్‌లోనే పూర్తి
- అభయారణ్యంలో సేకరణపై సర్కారు నిషేధం
- మిగిలిన ప్రాంతాల్లోని ఏజెన్సీవాసుల్లో ఆందోళన



8

రైతులకు సేవ చేయాలనే తపనతో..

బాలాజీ, వ్యవసాయ అధికారి, ఏన్కూరు



● ఏన్కూరు

పచ్చని పొలాలను చూసి సిరుల మాగాణాలంటారాయణ. రైతులను కనిపించే దైవాలుగా భావించడానికి ఏమాత్రం సంశయించరు. దేశానికి తిండి పెట్టే అన్నదాతలకు ఏదైనా చేయాలని చిన్ననాటి నుంచి తపించిపోయేవారు ప్రస్తుత ఏన్కూరు వ్యవసాయాధికారి బాలాజీ. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా

వ్యవసాయ కుటుంబం

మాది వైరా మండలం విప్పలమడక గ్రామం. నాన్న ప్రకాశరావు, అమ్మ మంగమ్మ. మాది వ్యవసాయ కుటుంబం. నాకు తమ్ముడు రవికుమార్, చెల్లి సునీత ఉన్నారు. తమ్ముడు సెక్రటేరియట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. సోదరి టీచర్‌గా పని చేస్తున్నారు.

సాగులో సాంకేతిక అవసరం..

ఏడోతరగతి వరకు స్వగ్రామమైన విప్పలమడకలో చదివాను. ఎనిమిది నుంచి పదోతరగతి వరకు వైరాలోని మధు స్కూల్‌లో చదివా. ఇంటర్ సూర్యాపేటలోని స్కాలర్స్ కళాశాలలో చదువుకున్నాను. అగ్రికల్చర్ బీఎస్సీ అశ్వారావుపేటలో చదివాను. అక్కడే సాగులో సాంకేతికతను విరివిగా వినియోగిస్తే మంచి ఫలితాలు సాధించొచ్చని తెలుసుకున్నా.

కాలేజీ రోజులు బంగారం

కాలేజీ రోజుల్లో ఎంతో జాలీగా ఉండేవాళ్లం. ఫ్రెండ్స్‌తో కలిసి పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవాళ్లం. ఎంతో సరదాగా గడిచిపోయింది విద్యార్థి జీవితం. ఆ రోజులు ఎంతో మధురం. చదువుల్లో ఎంతో పోటీ ఉండేది. ఇద్దరిద్దరం కలిసి చర్చించుకునేవాళ్లం. తెలియని అంశాలను తెలుసుకోవడానికి ఏ మాత్రం మొహమాటపడకపోయేవాడిని.

ఉద్యోగ నేపథ్యం

మొదట బ్రేయర్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేశా. 2000-2003వరకు మధిరలో మల్టీపర్పస్ ఎక్స్‌టేషన్ ఆఫీసర్‌గా పనిచేశాను. సెమీల్యాబ్ కంపెనీలో రెండేళ్లపాటు సేల్స్ మేనేజర్‌గా పనిచేశాను. మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో ఒక సంవత్సరం ఏవోగా పనిచేశాను. మైలవరంలోని ఎస్‌బీఐ బ్యాంకులో రెండు సంవత్సరాలు ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆతర్వాత కుక్కునూరులో ఏఈవోగా పనిచేసి పదోన్నతిపై 2009నుంచి ఏన్కూరు మండల వ్యవసాయ అధికారిగా పని చేస్తున్నాను.

రైతే రాజు..

ఎవరేమనుకున్నా దేశానికి అన్నం పెట్టే రైతే రాజు. అన్నదాత తాను పండించిన పంటకు తానే ధర నిర్ణయించే రోజు రావాలి. ఆరోజే నిజమైన పండుగ.

వేధింపుల ఫిర్యాదుకు
కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక యాప్
నేరుగా ఫిర్యాదు.. ఢిల్లీ కేంద్రంగా చర్యలు
వివరాలన్నీ గోప్యం
సద్వినియోగం మేలు





బాలికలకు భరోసా..

www.ncpcr.gov.in

లైంగిక వేధింపుల ఫిర్యాదులను నేరుగా ఢిల్లీ స్థాయిలో ఫైల్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్, ఆండ్రాయిడ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. స్థానిక అధికారులతో ఏమాత్రం సంబంధం లేకుండా నేరుగా ఉన్నత స్థాయికి కమిటీకి బాధితులు వివరాలు అందజేయవచ్చు. ఈ వివరాలతో ఈ వారం తరుణి ప్రత్యేక కథనం మీ కోసం...

- అశ్వారావుపేట రూరల్

బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంటుంది. పదేళ్లలోపు బాలికలపై జరుగుతున్న లైంగికదాడులను తలచుకుంటేనే భయం వేస్తుంది. చట్టాలు ఎన్ని ఉన్నా ఆశించిన మార్పు రావటంలేదు. చాలామంది నేరానికి పాల్పడిన వారికి భయపడటం, తమ పరువు ఎక్కడ పోతుందోననే ఆందోళనతో, ఎదుటి వ్యక్తి ఆర్థిక, అంగబలం, రాజకీయ అండలు చూసి పోలీస్‌స్టేషన్ మెట్లే ఎక్కటం లేదు. ఈ నేపథ్యంలో అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అఘాయిత్యాలకు పాల్పడిన వారికి శిక్షంచటంతో పాటు ఫిర్యాదుచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఈయాప్‌ను వినియోగించి చేసిన ఫిర్యాదుపై ఉన్నతస్థాయిలో విచారణ చేసి నేరనియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటారు.

ఆన్‌లైన్‌లోనే కాకుండా నేరుగా ఫిర్యాదు చేయడానికి హెల్ప్ లైన్ నెంబర్లు ఉన్నాయి. ఫోన్‌నెం.9868235077, టోల్‌ఫ్రీ నెం.1098.

ఢిల్లీ కేంద్రంగా చర్యలు

కేంద్రం రూపొందించిన ఈయాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ఢిల్లీ కేంద్రంగానే చర్యలు చేపడతారు. బాధితులు చేసిన ఫిర్యాదులను ఢిల్లీలోని కేంద్ర ప్రత్యేక బృందం పర్యవేక్షణలో కొనసాగుతాయి. ఈయాప్ ద్వానా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయానికి, జిల్లా కేంద్రానికి సమాచారం ఇస్తారు. బాలల సంరక్షణ అధికారి సిబ్బంది కూడా సహకరించి వెంటనే విచారణ జరుపుతారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపే అధికారులకు ఫిర్యాదు ఎవరు చేశారన్న సమాచారం అందించరు. దీంతో వందశాతం పారదర్శకతతో విచారణ జరిపి పోలీసుల సహకారంతో కేసును నమోదు చేస్తారు. ఎప్పటికపుడు విచారణ కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఫిర్యాదుదారులకు రక్షణ, నేరానికి పాల్పడే శిక్ష పడేలా యంత్రాంగం తోడ్పాటునిస్తుంది. దీంతో బాధితులకు న్యాయం జరుగుతుంది.

అవగాహన కల్పిస్తేనే

మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తీసుకువచ్చినా సరియైన అవగాహన లేక ఆశించిన మేర ప్రయోజనం కలగటం లేదు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఈయాప్‌పైనా అవగాహన సరిగా లేదు. ఈ నేపథ్యంలో బాలికలకు పూర్తిస్థాయిలో భరోసా కలిగించాలంటే దీనిపై విస్తృతంగా అవగాహన కలిగించాల్సిన ఆవశ్యకత ఉంది. అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టి యాప్‌ను అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

ప్రత్యేక యాప్

డెస్క్‌టాప్‌పైనే కాకుండా మొబైల్‌లో కూడా ఈ సైట్‌ను ప్రత్యేక యాప్ ద్వారా సందర్శించి ఫిర్యాదును చేయడానికి అవకాశం ఉంది. బాధితులు ఫిర్యాదు చేయడానికి ఈ అప్లికేషన్ ఎంతో ఉపకరిస్తుంది.



కేంద్ర ప్రభుత్వం బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణలో భాగంగా ప్రత్యేకంగా సైట్‌ను ఏర్పాటు చేసింది. www.ncpcr.gov.in అనే వెబ్‌సైట్‌ను తెరవాలి. అక్కడ వెంటనే ఫిర్యాదుల విభాగం ముఖచిత్రం కనిపిస్తుంది. అందులో కుడివైపు కిందిభాగాన ఎర్రరంగులో ఇంటర్‌నెట్ ఫిర్యాదు(ఆన్‌లైన్ కంప్లైంట్) అనే పేరు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సాధారణంగా చిన్నారులు ఎన్ని రకాల వేధింపులకు గురవుతారో అన్ని రకాల చిత్రాలు కనిపిస్తాయి. చిన్నారులపై అఘాయిత్యం జరిగేందుకు ఆస్కారమున్న ఆరు ప్రాంతాలు ఆటస్థలాలు, దుకాణం, రహదారి మీద,

ఫిర్యాదు చేసే విధానం ఇలా

పాఠశాల, పాఠశాలకు వాహనాల్లో వెళ్లేటపుడు, బహిరంగ ప్రదేశాల్లో బాలికలతో అనుచిత ప్రవర్తించటం శరీర భాగాల చిత్రీకరణ వంటి అంశాలను చిత్రాల రూపంలో పెట్టారు. చిన్నారులపై జరిగిన హింస స్వభావాన్ని అనుసరంచి యాప్‌లోని చిత్రంపై క్లిక్‌చేయాలి. అనంతరం ఫిర్యాదు పత్రంలో బాధితుల వివరాలు, జరిగిన సంఘటన వివరాలను పత్రంలో పొందుపరిచిపంపాలి. ఫిర్యాదుకు సంబందించిన సమగ్ర సమాచారం ఉండటంతో ఫిర్యాదుకు ఇబ్బందులు పడాల్సిన పనిలేదు. యాప్ కూడా pocso పేరుతో గూగుల్ ప్లే స్టోర్‌లో నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



మెడికల్ బోర్డు ధ్రువీకరిస్తే మరొకరికి ఉద్యోగం



బోనకల్, జనవరి 3: జీవో నెం 66, తేదీ. 23-10-2008 ప్రకారం నిబంధనలకు లోబడి ఉద్యోగం చేసేవారు అనారోగ్యం పాలయితే, శాశ్వతంగా విధులు నిర్వర్తించలేరని జిల్లా మెడికల్ బోర్డు ధ్రువీకరిస్తే మెడికల్ ఇన్వాలిడేషన్‌కు అర్హత ఉంటుంది. వారిని రిటైర్మెంట్ చేసి కుటుంబంలో మరొకరికి జూనియర్ అసిస్టెంట్ స్థాయికి మించకుండా కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చే అవకాశంఉంది. ఎఫ్ఆర్-18, ఏపీఎల్ఆర్-1933లోని రూల్-5 ప్రకారం ఐదేళ్లకు మించి గైర్హాజరు అయిన ఉద్యోగి, తన ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా భావించాలి. తిరిగి ఉద్యోగంలో చేరాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. జీవో 133, తేదీ. 3-5-1974, మెమో.49643 తేదీ. 6-10-1974 ప్రకారం ఇంక్రిమెంట్ అనేది మొదటి నెల అవుతుంది. జీవోఎంఎస్ 197, తేదీ. 06-07-2006ప్రకారం సివిల్ సర్జన్ ర్యాంక్ తగ్గని తత్సంబంధిత వైద్యులు అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరిస్తే కన్వీయన్స్ అలవెన్స్‌కు అర్హులవుతారు. సీఎల్ తప్పించి మరి ఏ సెలవులోనూ ఈ అలవెన్స్ ఇవ్వరు. జీవోఎంఎస్ 262, తేదీ. 25-8-1980 ప్రకారం సస్పెన్షన్ కాలంలో కూడ ఇవ్వరు.

ఆ ఐదు కుటుంబాలకే.. అరుదైన భాగ్యం

రామయ్య సేవలో కౌశికస, హరితస, ఆత్రేయస, భరద్వాజస, కౌండిన్యస గోత్రాల అర్చకులు



భద్రాచలం, జనవరి 3: ఎవరికి దక్కని అరుదైన భాగ్యం ఆ ఐదు కుటుంబాలకే దక్కింది. గోదావరి నదీ తీరాన భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించిన తరువాత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తరామదాసు తమిళనాడు రాష్ట్రంలోని శ్రీరంగం నుంచి ఐదు గోత్రాల వారిని తీసుకొచ్చారు. కౌశికస, హరితస, ఆత్రేయస, భరద్వాజస, కౌండిన్యస గోత్రాల వారిని భద్రాచలం తీసుకురాగా ఇందులో కౌండిన్య గోత్రికులు ప్రస్తుతం లేరు. కాగా ఇటీవల గొట్టిపుళ్ల వంశానికి చెందిన వారు సైతం ఉద్యోగ విరమణ చేయడంతో వారి వారసులు లేక ఆ వంశం వారు ప్రాతినిథ్యం వహించడం లేదు. ప్రస్తుతం అమరవాది, కోటి, పొడిచేటి వంశాలకు చెందిన వారు మాత్రమే రామయ్యకు నిర్వహించే వైదిక కార్యక్రమాల్లో సేవ చేసే భాగ్యం దక్కించుకున్నారు. కొన్ని శతాబ్దాలుగా భద్రాద్రి రామయ్యకు పూజా కార్యక్రమాలు వీరు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా వీరందరు పరస్పరం దూరపు బంధువులే కావడం విశేషం.

సిబ్బంది సమయం పాటించాలి

ములకలపల్లి, జనవరి 3: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి హెచ్చరించారు. బుధవారం మంగపేట గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి వెనుక భాగంలోగల చెత్త, పిచ్చి మొక్కలను శుభ్రం చేయాలన్నారు. వార్డులను, కాన్పుల గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించి ఆస్పత్రి వెనుక భాగంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. కాయకల్పలో మంగపేట 92.7 శాతం గ్రేడింగ్ సాధించినందున వంద శాతం సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. ఆస్పత్రిలో కేసీఆర్ కిట్లు ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏడు నెలల్లో వంద కాన్పులు జరిగా యని స్టాఫ్ నర్సు కమలా రత్నం వివరించగా, కాన్పుల సంఖ్య ఇంకా పెంచాలన్నారు. ఈ సందర్భం గా టేకుల గుంపునకు చెందిన నక్కా

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి

లక్ష్మీకి డీఎం హెచ్‌ఓ కేసీఆర్ కిట్టు అందజేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి పీహెచ్‌ఎన్ నిర్మల టూర్ డైరీలో పేర్కొన్న విధంగా మాధారం సబ్ సెంటర్ విధుల్లో లేనందున ఆమె ఒకరోజు వేత నాన్ని నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆయనవెంట జిల్లామాస్ మీడియా అధికారి చంద్రశేఖర్‌రావు, హెచ్‌ఈవో వెంకటేశ్వరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి

మిషన్ భగీరథ పనులపై ఎమ్మెల్యే ఆగ్రహం

అస్తవ్యస్త పనులపై కలెక్టరుకు పిర్యాదు

కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు

అన్నపురెడ్డిపల్లి, జనవరి3: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెపట్టిన మిషన్ భగీరథ పనులు మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో అస్థవ్యస్థంగా చేయడంపట్ల ఎమ్మెల్యే తాటివెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో చెపట్టిన మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. పనుల నిర్వహణ సమయంలో సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నిర్వహిస్తున్న సిబ్బంది వద్ద రూట్ మ్యాప్ లేకపోవడం ఇష్టానుసారంగా పనులు నిర్వహించడంపట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల నిర్వాహణపై అక్కడి నుంచే కలెక్టరుకు పోన్లో ఫిర్యాదు చేశారు. ఇష్టానుసారంగా పనులు నిర్వహించిన సదరు కాంట్రుక్టరుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని గ్రామస్థులను సూచించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్‌పై కెసు నమోదు చేయాలని ఎమ్మెల్యే పోలీసులను ఆదేశించారు. మిషన్ భగీరథ పనులు నిర్వహించే యంత్రాలను పోలీసులు అదుపులోకి తీసుకోనిపోలీసు స్టేషన్‌కు తరలించారు.

ఇష్టా రాజ్యంగా మిషన్ భగీరధా పనులు

మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో కాంట్రాక్టరు మిషన్ భగీరథ పనులను ఇష్టారాజ్యంగా నిర్వహించారని ఆరోపణలున్నాయి. పైపులైను వేసేందుకు భవనాలు పగలు కోట్టాల్సి ఉండగా ముడుపులు తీసుకుని వారికి అనుకులంగా పైపులు వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు సమయంలో సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ చెప్పిందే చలామణి అవుతోందనే విమర్శలున్నాయి. కాంట్రాక్టరు వైఖరిపై గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బుధవారం గ్రామాన్ని సందర్శించి మిషన్ భగీరథ పనుల పనితీరును పరిశీలించి అసంతృప్తితో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు స్పష్టమవుతోంది.



మిషన్ భగీరథ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాటి



స్టేషన్‌కు తరలించిన మిషన్ భగీరథ యంత్రాలు

ఓపెన్‌కాస్టులపై సమరభేరి

మన్యంలో ఏకమైన విపక్షాలు, ప్రజాసంఘాలు ● రేపు గుండాలలో సదస్సు

ఇల్లెందు, జనవరి 3: అభివృద్ధి, దేశ అవసరాల పేరిట ఏజెన్సీ ప్రాంతాల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తూ, విధ్వంసాన్ని సాగిస్తున్నారంటూ సింగరేణి ఓపెన్‌కాస్టు గనులకు వ్యతిరేకంగా పోరాటాలకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు శ్రీకారం చుట్టాయి. పర్యావరణాన్ని కాపాడుకుందాం, భూములను రక్షించుకుందాం అంటూ న్యూడెమోక్రసీ(రాయలవర్గం), సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ, ఎమ్మార్పీఎస్, తుడుందెబ్బ, నేతకానిసంఘం, ఆదివాసీ సంఘాల జేఏసీలు ఏకమై ఓపెన్‌కాస్టుల వ్యతిరేక పోరాట కమిటీగా ఏర్పడి దశలవారీ ఆందోళనలకు పూనుకోవాలని నిర్ణయించాయి. ఇందుకోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నాయి. ఓపెన్‌కాస్టుల ద్వారా బొగ్గు నిక్షేపాలు తీయడం వలన అనేక నష్టాలున్నాయని, పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద, ప్రజాహిత సంస్థలు చెబుతున్నా పాలకులు పెడ చెవిన పెడుతూ యధేచ్ఛగా ఓసీ తవ్వకాలు జరుపుతున్నారని పోరాట కమిటీ ఆరోపిస్తోంది. అంతేగాక తెలంగాణలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికలకు ముందు ఓసీలను వ్యతిరేకించి, తాము అధికారంలోకి వస్తే ఓసీలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శిస్తోంది. గుండాల నుంచి భూపాలపల్లి వరకు పెద్ద ఎత్తున ఓసీలను ప్రారంభించేందుకు యత్నాలు చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 14ఓసీల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ యత్నిస్తున్నారని పోరాట కమిటీ ప్రచారం చేస్తోంది. ఓసీలతో ప్రశాంతంగా అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల జీవితాలు కల్లోల భరితం కానున్నాయని, సహజ సిద్ధమైన అడవులు, సారవంతమైన పంట పొలాలు, భూగర్భజలాలు, వాగులు, వంకలు కనుమరుగై, బొందల గడ్డలుగా మారతాయని పోరాట కమిటీ ఏజెన్సీ గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తుండటం గమనార్హం. ఈ మేరకు శుక్రవారం గుండాలలో సింగరేణి ఓసీల వ్యతిరేక సదస్సు నిర్వహిస్తున్నారు. సదస్సులో ఆవునూరి మధు(ఎన్డీ) పోతినేని సుదర్శన్(సీపీఎం), ఎస్‌కే.సాబిర్‌పాష(సీపీఐ), వట్టం ఉపేందర్(తుడుందెబ్బ), పోషం నర్సింహరావు(కాంగ్రెస్), వట్టం నారాయణ(టీడీపీ), బొమ్మెర్ల శ్రీను(ఎంఆర్‌పీఎస్), దాట్లనాగేశ్వర్‌రావు(ఆదివాసీ జేఏసీ), జాడినర్సయ్య (నేతకాని సం ఘం), పాల్గొంటున్నట్లు పోరాట కమిటీ వెల్లడించింది.

ఓసీలతో ప్రజల జీవన విధ్వంసం

మధు, న్యూడెమోక్రసీ నేత

ఇల్లెందు, జనవరి 3: సింగరేణి ఓసీల కారణంగా గుండాలప్రాంత ప్రజలకు కష్టనష్టాలు తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని, పచ్చని అడవులు, పొలాలు బొందల గడ్డలుగా మారతాయని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, మాజీ దళ కమాండర్ ఆవునూరి మధు స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుండాల నుంచి భూపాలపల్లి వరకు సింగరేణి ఓసీల ఏర్పాటుకు యత్నిస్తుందని, అందువలన వందలాది గ్రామాలు నామరూపాలు లేకుండా పోతాయని, ప్రజలు జీవనాధారాలు కోల్పోతారని, వాతావరణ కాలుష్యాలు ప్రబలి అనేక వ్యాధులకు గురవుతారని వివరించారు. అయితే కొందరు ఓసీల వలన కలిగే దుష్పరిణామాలు గుర్తించకుండా నిర్వాసితుల నష్టపరిహారాల గురించి చెబుతున్నారని, సింగరేణి ఏ ప్రాంతంలోనూ నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో పరిహారాలు ఇవ్వలేదని ఆరోపించారు. కోయగూడెం, మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో నేటికీ నిర్వాసితులు పరిహారాల కోసం సింగరేణి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని పేర్కొన్నారు. సహజ సంపదలను కొల్లగొట్టి, ఖనిజ సంపదలను తరలించుకుపోయే ప్రభుత్వ యత్నాలను ప్రతిఘటించడానికే ప్రజాసంఘాలు, పార్టీలతో కూడిన పోరాట కమిటీ ఏర్పడిందన్నారు.

ఓసీల బారినుంచి ఏజెన్సీని కాపాడుకుంటామని, గుండాలలో జరిగే సదస్సుకు అన్ని గ్రామాల ప్రజలు తరలిరావాలని మాజీ దళకమాండర్ మధు పిలుపునిచ్చారు.

పినపాక

మణుగూరు ఎంపీడీవోగా రవి



మణుగూరు, జనవరి3: మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి.రవి కుమార్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. 2011లో గ్రూప్-1లో సెలెక్టయిన రవికుమార్‌ను తొలి పోస్టింగ్‌గా మణుగూరు ఎంపీడీవోగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి తన పరిధిలో ఉన్నమేరకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర హాలో
- సీతారామ ఎంసీఏ

పినపాక మండల అధికారుల సమాచారం

- తహసీల్దార్:9652528386
- ఎంపీడీవో : 9440906951
- ఎంఈవో : 9959087110
- సీఐ బయ్యారం : 9440795328
- ఎస్ఐ, కరకగూడెం:9440904284
- ఎస్ఐ బయ్యారం:9440904283
- రేంజ్ అధికారి : 9440816277
- విద్యుత్ ఏడీఈ : 9440811536
- వెలుగు ఏపీఎం : 9704789715
- సీడీపీవో : 7095556826
- పీఆర్ ఏఈ : 9959156956
- ఇరిగేషన్ ఏఈ : 9652177622
- ఐటీడీఏ ఏఈ : 8142574999
- వ్యవసాయాధికారి : 72888942

రామానుజవరంలో 801

పీవోటీ కేసులు

ఆక్రమణలో 1476 ఎకరాల అసైన్డ్ భూమి

నివేదిక సిద్ధం చేస్తున్న అధికారులు

ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు: తహసీల్దార్



గ్రామసభలో అధికారులు (ఫైల్)

మణుగూరురూరల్, జనవరి2: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే గ్రామసభలు మండలంలో పూర్తయ్యాయి. చివరగా పూర్తయిన రామానుజవరం గ్రామసభ నివేదికను సిద్ధం చేసే పనిలో సిబ్బంది ఉన్నారు. ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం రామనుజవరం రెవెన్యూ పరిధిలో నిర్వహించిన గ్రామసభల్లో మొత్తం 801 ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (పీవోటీ) కేసులు నమోదుచేశారు. ఈ కేసులకు సంబంధించిన సుమారు 1476 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఇతరుల ఆక్రమణలో ఉందని తేల్చారు. మొత్తం రామానుజవరం రెవెన్యూ పరిధిలో 1172 సర్వే నెంబర్లలో 25,439.10 ఎకరాల భూమి ఉంది.



రామానుజవరం గ్రామం

853లోని ప్రభుత్వ భూమి..

రామానుజవరం సర్వేలోని 853 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత బీటీపీఎస్ నిర్మాణానికిపోగా మిగతాది ఇతరుల స్వాధీనంలో ఉంది. బీటీపీఎస్‌లో ఎంత ఉంది.. ఇతరుల చేతిలో ఎంత ఉందో తెలియాల్సి ఉంది. ఈ భూముల్లోని ఆక్రమణలను తొలగించేందుకు ఇటీవల అధికారులు నోటీసులు జారీచేశారు. నివేదిక వచ్చాక కానీ.. అధికారుల తదుపరి చర్యలు తెలిసే అవకాశం లేదు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే..

నాగప్రసాద్, తహసీల్దార్



మండలంలో నిర్వహించిన రైతు సమగ్ర భూ సర్వే పూర్తయింది. నివేదికను కలెక్టర్ అం దజేస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీవోటీ కే సుల్లో తగిన చర్యలు తీసు

సావిత్రీబాయి పూలే జయంతి

మణుగూరు, జనవరి3: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాక వెంకటేశ్వర్లు, ఎర్రోళ్ల అనీల్, నవజీవన్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన డిగ్రీ కళాశాలలో..

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల కో-ఆర్డినేటర్ బుర్హాన్ హజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టెమాజి, అధ్యాపకులు వెంకటేష్, సాధిక్, సతీష్, శ్రీ విద్య టెక్నో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శంకర్ పాల్గొన్నారు.

'మహోన్నత వ్యక్తులుగా ఎదగాలి'

గుండాల: విద్యార్థులు మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని గుండాల గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు. బుధవారం సావిత్రిబాయి పూలే 187వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'సకాలంలో పన్నులు చెల్లించాలి'

బూర్గంపాడు, జనవరి3: సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పాండవుల వినోద కోరారు. బుధవారం బూర్గంపాడు మండల పరిధిలోని టేకులచెరువు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తులసీరాం ఆధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సభలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకొని మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుత ధర్మ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, జనవరి3: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రూపొందించిన ఆయుత ధర్మ దీక్ష వాల్ పోస్టర్‌లను బుధవారం ఎంఈవో శ్రీనివాస్ ఆవిష్కరించారు. గజ్వేల్‌లో దీక్షలు ప్రారంభమవుతాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, పాండురాజు, రాంసింగ్, రాజేశ్వరరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

9నుంచి ఎన్‌టీఆర్ కప్ క్రికెట్ పోటీలు

అశ్వాపురం జనవరి3: తెలుగుయువత ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి ఎన్‌టీఆర్ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు దొడ్డా రమేష్, నాగుబండి అనిల్ తెలిపారు. ఆసక్తి గల జట్లు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు.

దుగినేపల్లిలో కాంగ్రెస్ ఫ్లెక్సీల దహనం

పినపాక, జనవరి3: పినపాక మండలం దుగినేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని కొందరు దుండగులు మంగళవారం తెల్లవారుజామున దహనం చేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సంఘటనాస్థలాన్ని సందర్శించారు. అనంతరం జానంపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్లెక్సీలను తగలపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని రేగా డిమాండ్ చేశారు. రాజకీయంగా దెబ్బతీయాడానికి కొందరు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారన్నారు. ఈ సంఘటనపై కాంగ్రెస్ నాయకులు ఏడూళ్ల బయ్యారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పొనుగోటి భద్రయ్య, నాయకులు రవిశేఖరవర్మ, కంది సుబ్బారెడ్డి, పడిగ నాగయ్య, బోడా ఈశ్వర్, గాంధీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు

ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్‌ని ప్రకటించాలి: రవి

పినపాక, జనవరి3: ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్‌ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవా రం ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు విజయ, రమ, రాందాస్, రాజు, వీరమ్మ, మహాలక్ష్మీ తదితరలు పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రాంతంలో

చికెన్‌షాపుల తొలగింపు

అడ్డుకున్న వ్యాపారులు

మణుగూరురూరల్, జనవరి3: మునిసిపాలిటీ పరిధిలోని సురక్ష బస్టాండ్ ప్రాంత సమీపంలోని చికెన్ షాపులను కమిషనర్ ఎన్.నర్సింహారావు తొలగించారు. చికెన్ షాపులు రోడ్డుపై ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు అపరిశుభ్రవాతావరణం ఏర్పడుతోందని, షాపులను అక్కడినుంచి తరలించాలని మునిసిపల్ అధికారులు కొద్ది రోజులక్రితమే నోటీసులిచ్చారు. నోటీసులకు స్పందించకపోవడంతో బుధవారం సాయంత్రం తొలగింపు చర్యలకు పూనుకున్నారు. తొలగించేందుకు వచ్చిన కమిషనర్‌తో పాటు సిబ్బందిని యజమానులు అడ్డుకున్నారు. తమ వద్ద పన్ను ఎందుకు వసూళ్లు చేశారని, షాపులకు తాత్కాలిక అనుమతి ఎందుకిచ్చారంటూ నిలదీశారు. చికెన్‌కొట్టే మొద్దులను ఆటోలోవేసుకుని కార్యాలయానికి తరలిస్తుండగా షాపు యజమానులు ఆటోను అడ్డగించి వాగ్వాదానికి దిగారు. దీంతో కమిషనర్ నర్సింహారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి వివాదం సద్దుమణిగేలా చేశారు.

అనుమతిలేని బిల్డింగ్ కూల్చివేతకు..

శేషగిరినగర్ మసీదు ప్రాంతంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేసేందుకు మునిసిపల్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు చేస్తున్న ఓ కూలి బిల్డింగ్‌ను ఆనుకుని వెళ్తున్న విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. ఈ విషయమై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో ఆ భవనం నిర్మాణానికి అనుమతులు లేవని, వెంటనే పనులను ఆపి నిర్మాణాన్ని కూల్చివేయాలని నోటీసులిచ్చారు. భవన యజమాని నుంచి స్పందన లేకపోవడంతో ఆ భవనాన్ని కూల్చివేసేందుకు కమిషనర్ అనుమతినిచ్చారు.

ఏర్పాట్లు చేశాం..

శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి

అనుమతి లేకుండా భవన నిర్మాణ పనులను చేపట్టి ఓ కూలి చనిపోడానికి కారణమైన బిల్డింగ్‌ను కూల్చివేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము. బిల్డింగ్‌ను ఆనుకుని వెళ్లే విద్యుత్‌లైన్‌కు సరఫరా నిలిపివేయాలని ట్రాన్స్‌కో ఏఈని కోరాము. విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడంతో కూల్చివేత వాయిదా వేశాము.



కూల్చివేతను పర్యవేక్షిస్తున్న కమిషనర్

సీఎంపీఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

మణుగూరు, జనవరి3: అనారోగ్యంతో బాధపడుతున్న గుండాల మండలానికి చెందిన రమేష్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌ను బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో రూ.38 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా సిహెచ్ సౌమ్యకు రూ.18వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గుండాల మండల అధ్యక్షుడు ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తపూత నమూనాల సేకరణ

దుమ్ముగూడెం జనవరి 3: మండలంలోని రేగుబల్లిలో పశుసంవర్ధక శాఖ అధికారులు బుధవారం పశువుల నుంచి రక్తపూత నమూనాలను సేకరించారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పనితీరును పరిశీలిస్తామని వ్యాధుల నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ అరుణ తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ ఇచ్చామని అన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డామాలోతు రాజేందర్, సిబ్బంది రామస్వామి, గోపాలమిత్ర రాంబాబు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ మిడిల్ క్లాస్ అబ్బాయి
- విజయభాస్కర్ హలో
- గోపాలకృష్ణ టైగర్ జిందాబాయి
- శివం (సారపాక) రోమియో జూలియట్

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	:7680026361
ఎంపీడీఓ	:9440906956
ఎస్ఐ	:9440795307
ఎంఈఓ	:9912170410
రేంజిఅధికారి	:9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	:9440811554
మండల ఏఓ	:7288894265
పీఆర్ జేఈ	:9440564966
ఈఓఆర్డీ	:9492091891
ఎక్సైజు సీఐ	:9440902683
వెటర్నరీ వైద్యుడు	:9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	:9989027131
నరసాపురం పీహెచ్‌సీ	:8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	:9963300896
తాలిపేరు డీఈ	:7075238444
ఇరిగేషన్ ఏఈ	:9100040649
టెలికాం ఏఈ	:9441558855

కాంగ్రెస్‌లో అసమ్మతి

స్వరం..

ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యమిస్తున్నారని నాయకుల ఆరోపణ

రేపు టీపీసీసీ అధ్యక్షుడిని కలిసే యోచన



కాంగ్రెస్ కార్యాలయం

భద్రాచలం జనవరి 3: భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం ఆ పార్టీ నాయకుల్లో అసమ్మతి స్వరం వినిపించేలా చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో లేని విధంగా భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడి పదవి తొలిసారిగా తెరపైకి రావడం పట్ల ఆ పార్టీ నాయకులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జిల్లా నాయకులు స్థానిక నాయకుల మనోభావాలను పరిగణలోనికి తీసుకోకుండా అధ్యక్షుడి పేరు తెరపైకి తేవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అధ్యక్షుడిగా నియమింపబడ్డ నాయకుని పట్ల తమకేమి వ్యతిరేకతలేదని, కాకపోతే ఒకే సామాజిక వర్గానికి డివిజన్‌లోని అధిక పోస్టులు కేటాయించారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో ఇతర బలమైన సామాజిక వర్గాల వారు ఉన్నా వారిన ఉద్దేశ్యపూర్వకంగా విస్మరించడం సమంజసం కాదంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా నాయకత్వం దృష్టి తీసుకెళ్లామని ఈ నేపథ్యంలో త్రిసభ్యకమిటీకి సమాచారం లేకుండా డివిజన్‌లో ఎవరికి పదవులు కేటాయించొద్దని రాష్ట్ర నాయకులు చెపుతున్నట్టు సమాచారం. 2019 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీనియర్ నాయకులను విస్మరించడం పార్టీకి శ్రేయస్కరం కాదని నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిని శుక్రవారం కలిసే యోచనలో ఆ పార్టీ నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుల నియామకం అనంతరం వచ్చిన భద్రాచలం -7 ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలవాల్సి ఉన్నా పార్టీ అధ్యక్షులు ఆ దిశగా కసరత్తు చేయకపోవడం పట్ల నాయకులు విస్మయం చెందుతున్నారు. టీఆర్ఎస్‌కు ప్రధాన పోటీదారైన కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్ధిని నిలుపక పోవడం ఒక రకంగా వైఫల్యంగా చెప్పక తప్పదని వారు పేర్కోంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న అసమ్మతి స్వరం ఏ విధంగా సమసిపోతుందనేది వేచి చూడాలి.

ఎంపీటీసీ - 7..

నామినేషన్ల పరిశీలన

11న పోలింగ్.. రెండు ప్రాంతాల్లో కేంద్రాలు



నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

భద్రాచలం టౌన్, జనవరి 3: భద్రాచలంలోని ఎంపీటీసీ -7 ఎన్నికకు దాఖలైన నామినేషన్లను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్ రామ్మూర్తి పరిశీలించారు. సీపీఎం తరపున ఇద్దరు అభ్యర్థులు మూడు నామినేషన్లు వేశారు. ఇందులో సున్నం చిలకమ్మ నామినేషన్లో తప్పులుండడంతో తిరస్కరణకు గురైంది. ఈ నెల ఆరున నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి గడువు ఉంది. ప్రస్తుతం సీపీఎం తరపున కుంజా విజయ, బీజేపీ నుంచి సున్నం భూలక్ష్మీ, టీడీపీ తరపున తాటి సావిత్రి, టీఆర్ఎస్ తరపున ఇస్లావత్ స్వరూప, బానోత్ దుర్గా, అంబటి కర్ర సామ్రాజ్యం బరిలో ఉన్నారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు గడవు ఉండడంతో బరిలో ఎవరు నిలుస్తారన్న చూడాలి. ఎం పీటీసీ-7 పరిధిలో 3302 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ జరగనుంది. భద్రాచలంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండు పోలిం గ్ కేంద్రాలు, గిరిజన బీఈడీ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో అ సిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పీవీ రామకృష్ణ, మాచర్ల రమాదేవి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తికి పోస్టు కార్డులు

దుమ్ముగూడెం జనవరి 3: ఎస్టీ రిజర్వేషన్ నుంచి లంబాడాలను తొలగించాలని కోరుతూ ఏవీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం సుప్రీం కోర్డు జడ్జికి యాభైకు పైగా పోస్టుకార్డులు రాశారు. మండలంలోని అచ్యుతాపురంలో ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి సోయం కామరాజు మాట్లాడారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. న్యాయమూర్తికి సైతం లేఖ రాశామన్నారు. భద్రాచలం ఎంపీటీసీ ఉప ఎన్నికలో లంబాడాలు పోటీనుంచి తప్పుకోవాలని, లేని పక్షంలో ఆదివాసీలంతా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కుర్సం రవి, ప్రసాదు, గణేష్, నర్సింహారావు, వీరాస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకపోతే ప్రతిఘటన

దీక్షా శిబిరంలో ఎమ్మార్పీఎస్ నేతల హెచ్చరిక



దీక్షలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ నేతలు

భద్రాచలం టౌన్, జనవరి 3: మాదిగల న్యాయమైన డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించకుంటే ప్రతిఘటన తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అలవాల రాజాపెరియార్, మండలాధ్యక్షుడు కొమ్మగిరి వెంటేశ్వర్లు అన్నారు. బుధవారం భద్రాచలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్క రోజు దీక్షను వారు ప్రారంభించి.. మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ భాను ప్రసాద్, ఎంఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, మనోహర్, రవి, రాజారావు పాల్గొన్నారు.

చర్లలో..

చర్లలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు అలవాల సతీష్ మాట్లాడారు. దీక్షల్లో సోమరాజు, చెన్నం రాంమూర్తి, మాచ్చా వెంకటేశ్వర్లు, చంద్రయ్య పాల్గొన్నారు. దీక్షలకు జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య మద్దతు తెలిపారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అకడమిక్ బృందం



మాట్లాడుతున్న భద్రు

అశ్వాపురం జనవరి 3: మండల పరిధిలోని గొందిగూడెం ఆశ్రమపాఠశాలను ఐటీడీఏ అకడమిక్ మానటరింగ్ బృందం బుధవారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనతీరు, హస్టల్ నిర్వాహణ, పిల్లల భోజనవసతిని అడిగి తెలుసుకున్నారు. ప్రగతి ఆధారంగా గ్రేడ్‌లు కేటాయించటం, ఉత్తమ పనితీరుకు సలహాలు, సూచనలు అం దజేశారు. పాఠశాల నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు దోసపాటి ట్రస్ట్ చేయూత

పినపాక, జనవరి3: మండలంలో బట్టుపల్లి గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితుడు ఉప్పల రామారావు కుటుంబానికి బుధవారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు వితరణను అందజేశారు. ఇందులో బాగంగా దుస్తులు, వంటసామాగ్రి, దుప్పట్లు, బకెట్, కొంత నగదును అందజేశారు. కార్యక్రమంలో రామారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశం దృశ్యం

చర్ల, జనవరి 3: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కోదండరామయ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. అధికారులు మండల ప్రగతి నివేదికతో హాజరవ్వగా, ప్రజాప్రతినిధులు ప్రజాసమస్యలపై గళం విప్పారు. ముందుగా ఆర్‌డబ్ల్యూఎస్, విద్యాశాఖ, రెవె న్యూ, విద్యుత్ శాఖ, తాలిపేరు ప్రాజెక్టు, ఉపాధిహామీ, ఐసీడీఎస్, ఆర్‌టీసీ, సెర్ప్, వ్యవసాయశాఖ ల పై చర్చించారు. మండలంలో అనుమతులు ఒకచోట రేషన్ దుఖానాలు మరో చోట నిర్వహిస్తున్నారని, పెద్దిపల్లి, కొత్తూరు, ఆర్.కొత్తగూడెం, గొమ్ముగూడెం ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. కుర్నపల్లి, పూసుగుప్ప గ్రామాలకు రహదారులు నిర్మించారని ఆర్‌టీసీ బస్‌ని ఏర్పాటు చేయాలని పులువురు కోరారు. కాగా చాలా మంది అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సత్యనారాయణపురం సొసైటీ అధ్యక్షుడు భూపతి రాజు శ్రీరామరాజు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టిన టిప్పర్

ముగ్గురి మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు ● మొండికుంట వద్ద ఘటన







మృతులు శివరాత్రి గోపయ్య, తోడేటి భాగ్యారావు, కనకారావు,



సంఘటనా స్థలంలో ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న సీఐ నరేందర్

అశ్వాపురం జనవరి 3: మండల పరిధిలోని మొండికుంట కట్టుకాలువ వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, ఆరుగురు తీవ్రగాయాలపాల య్యారు. భాధితులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం, గుంటూరు ప్రాంతానికి చెందిన పైపులైను పనుల కూలీలు. వివరాలిలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన కూలీలు కొద్దిరోజులుగా మండలంలో బీఎస్ఎన్ఎల్ పైపులైను పనులు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున గుంటూరునుంచి డీసీఎంవ్యాన్‌లో వచ్చిన బీఎస్ఎన్‌ల్ బండిల్‌ను దించేందుకు వెళ్లారు. మణుగూరు-కొత్తగూడెం జాతీయ రహదారి పక్కన వ్యాన్ నుంచి బండిల్ దించుతుండగా, మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న టిప్పర్ వెనుక నుంచి డీసీఎంను ఢీ కొట్టడంతో కొవ్వూరుకు చెందినకూలీ శివరాత్రి గోపయ్య(45),గుంటూరుకు చెందిన వ్యాన్ డ్రైవర్ తోడేటి భాగ్యారావు(25) అక్కడికక్కడే మృతి చెందగా జంగారెడ్డిగూడేనికి చెందిన మరో కూలి సన్యాసిపేట కనకారావు (46) భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటనలో జంగారెడ్డిగూడేనికి చెందిన కూలీలు శివరాత్రి రామచంద్రయ్య, శ్రీనివాస్, తురకా వెంకన్న, ఒల్లెపు భద్రాజి, సంపంగి వెంకటేష్, బెజవాడరాజు కాళ్లు, చేతులు విరిగి తీవ్రగాయాలపాలయ్యారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్ఐలు రవీందర్, రాంజీ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. మణుగూరుకు చెందిన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం భద్రాచలం తరలించారు. మృతుల బం ధువు వీరస్వామి ఫిర్యాదు మేరకు మణుగూరు డీఎస్పీ సాయిబాబా పర్యవేక్షణలో సీఐ నరేందర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన టిప్పర్



టిప్పర్ ఢీకొనడంతో రోడ్డు పక్కకు పోయిన డీసీఎం

తెలవారుతుండగానే

కబళించిన మృత్యువు..

పొట్టకూటికోసం వచ్చి కానరాని లోకాలకు ● జంగారెడ్డిగూడెం వాసుల్లో విషాదం

అశ్వాపురం డిసెంబర్ 03: వారంతా పొట్టకూటి కోసం పక్క రాష్ట్రం నుంచి పిల్లా పాపలతో వలసవచ్చి మట్టిపనులు చేసుకుంటున్నారు. తెల్లవారుజామున కూడా ఇంట్లో తాము పనికివెళ్లి వెంటనే వస్తామని భార్య బిడ్డలతో చెప్పి వెళ్లిన గంటలోనే వారిని మృత్యువు కబళించింది. దీంతో వారి కుటుంబాల్లో విషాదం నింపింది. తెల్లవారుతుండగానే టిప్పర్ రూపంలో మృత్యువు వారిని వెంటాడింది. ఇది పొట్టకూటి కోసం జంగారెడ్డిగూడెంనుంచివచ్చి మండల పరిధిలోని మొండికుంటవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి వ్యధ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం, కొవ్వూరు గుంటూరు ప్రాంతాలనుంచి కూలీలు బీఎస్ఎన్ఎల్ పైప్‌లైన్ పనులు చేసేందుకు అశ్వాపురం, మణుగూరు మండలాల్లో గత నెల రోజుల నుండి నివాసం ఉంటున్నారు. మండల పరిధిలో నెల్లిపాకబంజరవద్ద మకాం ఉంటున్న శివరాత్రి గోపయ్య(45), సన్యాసిపేట కనకారావు(46)లు బుధవారం తెల్లవారుజామున కాంట్రాక్టర్ పిలవడంతో గుంటూరునుండి వచ్చిన బీఎస్ఎన్ఎల్ పైపు బండిళ్ళు దింపేందుకు వెళ్లగా అకాలమృత్యువు వారిని కాటేసింది. గోపయ్య, కనకారావుల కుటుంబాలు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. సొంత ఊరిలో సెంటుభూమి లేకపోవడంతో మట్టి పనిని నమ్ముకొని జీవిస్తున్నారు. వారికి భార్య, ఇద్దరేసి పిల్లలున్నారు. వీరి కష్టం పైనే ఆ కుటుంబాలు జీవిస్తున్నాయి. వారు మృత్యువాత పడటంతో సంఘటనా స్థలంలో బంధువుల రోధనలు మిన్నంటాయి. ఊరుకాని ఊరు వచ్చి మమ్మల్ని విడిచి కానిరాని లోకాలకు వెళ్లారంటూ బంధువులు రోధించిన తీరు పలువురిని కంటి తడి పెట్టించింది. మరో వైపు కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను చూసి బంధువులు బోరున విలపించారు. తమవారికి ఏంజరిగిందో తెలియక వారు మకాం ఉంటున్న ప్రాంతాల్లో చిన్నారులు బేల చూపులతో చూడటం పలువురిని కలచివేసింది. మరో మృతుడు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యలమందల గ్రామానికి చెందిన భాగ్యారావు డీసీఎం డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.



రోదిస్తున్న కుటుంబసభ్యులు



నెల్లిపాక వద్ద కూలీల మకాం, తమ వారి కోసం ఎదురుచూస్తున్న పిల్లలు

రూ.30వేల గుట్కాల పట్టివేత



పట్టుకున్న గట్కాలను చూపిస్తున్న సీఐ, ఎస్ఐ

కారేపల్లి, జనవరి 3: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో బుధవారం రూ.30 వేల విలువ గల నిషేధిత గుట్కాలు, అంబర్‌ప్యాకెట్లను ఎస్ఐ అన్నెం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలోపట్టుకున్నారు. ఈసందర్బంగా పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సాంబరాజు వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని గిద్దవారిగూడెం స్టేజి వద్ద ఎస్ఐతో పాటు సిబ్బంది వాహనాలు తనిఖీ చే సే క్రమంలో మండలంలోని బాగ్యనగర్ తండాకు చెందిన హతీరాం అనే వ్యక్తి ఖమ్మం నుంచి కారేపల్లికి తన ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. పోలీసులు హతీరాం బండిని అపాలని కోరినా అపకుండా వెళుతుండటంతో అనుమానం వచ్చిన ఎస్ఐ, సిబ్బంది వెంబడించి కారేపల్లి మండల కార్యాలయల వద్ద పట్టుకుని అతని వద్దఉన్న గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గుట్కాల విలువ రూ.30 వేల వరుకు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శశిదర్, సిబ్బంది హరి, నాగేశ్వరరావు, పాపారావు, మంగీలాల్, రాజేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

ఖమ్మం క్రైం జనవరి 3: ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం నెహ్రూనగర్ ప్రాంతంలో బుధవారం ఒక గుర్తుతెలియని మృత దేహం వెలుగు చూసింది. దాదాపు నలభై ఏళ్లన్న వ్యక్తి మృత దేహం ఖాళీ ప్రదేశంలో పడి ఉండటంతో గమనించిన స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

మృతుడు యాచకుడై ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమ్మించి.. నిరాకరించాడు

పెళ్లి చేసుకోనన్న ప్రియుడి ఇంటి వద్ద ప్రియురాలి ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైలారంలో ఘటన

ఆళ్లపల్లి, జనవరి 3: ప్రేమించాడు.. పెళ్లి చేసుకుంటానన్నాడు... పెళ్లి పీటలదాకా తీసుకెళ్లాడు.. చివరకు నిరాకరించాడు.. దీంతో ఓ యువతి ప్రియుడి ఇంటి ఎదుట ఆందోలనకు దిగింది. ఈ సంఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మైలారం గ్రామంలో బుధవారం జరిగింది. మైలారం గ్రామానికి చెందిన ఎర్రం సమ్మక్కను, అదే గ్రామానికి చెందిన గొగ్గల రాజబాబు ప్రేమించాడు. ఏడేళ్లుగా ఇద్దరి మధ్య ప్రేమవ్యవహారం సాగుతుండగా.. ఏడాది క్రితం పెళ్లి వ్యవహారం తెరపైకి రాగా.. ఇరు కుటుంబాలు అంగీకరించకపోవడంతో వారి మధ్య వివాదం ఏర్పడింది. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి.. ఇద్దరూ ఆదివాసీ తెగకు చెందిన వారే కావడంతో వివాహం చేయాలని సూచించారు. ఈ క్రమంలో తనకు ఓ ఏడాది గడువు కావాలని రాజబాబు కోరాడు. అందుకు సమ్మక్క కుటుంబసభ్యులు కూడా అంగీకారం తెలిపారు. అయితే రాజబాబు కోరిన గడువు పూర్తయిన నేపథ్యంలో సమ్మక్క కుటుంబసభ్యులు రాజబాబు కుటుంబంతో సంప్రదింపులు జరిపి ఇరుకుటుంబాలతో పాటు, పెద్దల సమక్షంలో డిసెంబరు 27న రిజిస్టర్ మ్యారేజ్ చేయాలని నిర్ణయించారు. అయితే రిజిష్టర్ మ్యారేజ్‌కు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజబాబు.. ముహూర్తం రోజు వరకు కూడా తిరిగి రాకపోవడంతో సమ్మక కుటుంబసభ్యులు రాజబాబు తల్లిదండ్రులను ప్రశ్నించారు. కానీ వారి నుంచి సరైన సమాధానం లేకపోవడంతో.. సమ్మక్క కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. అయినా ఫలితం లేకపోవడంతో గ్రామస్థుల సమక్షంలో పంచాయతీ నిర్వహించాలని భావించినా.. అందుకు గ్రామంలోని వారు సహకరించక పోవడంతో.. బుధవారం వివిద పార్టీల నాయకులు, ఆళ్లపల్లి సర్పంచ్ గొగ్గల కృష్ణయ్య ఆధ్వర్యంలో సమ్మక్క.. రాజబాబు ఇంటి వద్ద ఆందోళనకు దిగింది. తనకు రాజబాబుకు మధ్య ఏడేళ్లుగా ఏళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోందని సమ్మక్క వివరించింది. బీటెక్ పూర్తి చేసిన రాజబాబు ఉద్యోగ వేటలో ఉన్నాడని, తాను ఇంటర్ వరకు మాత్రమే చదవడంతో.. రాజబాబు కుటుంబ సభ్యులు పెళ్లికి నిరాకరిస్తున్నట్టు సమ్మక్క ఆరోపిస్తోంది. దీంతో జోక్యం చేసుకున్న పోలీసులు రాజబాబును పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వగా.. తనకు సమ్మక్కకు ఎలాంటి సంబంధం లేదని, బలవంతంగా తనతో పెళ్లికి ఒప్పించారని సమాధానమిచ్చాడు. దీంతో ఇరు కుటుంబాలు గురువారం సమావేశమై.. రాజీ కుదిర్చుకోవాలని, పెళ్లి జరిపేలా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఐ గ్రామస్థులకు సూచించడంతో ఆందోళనకారులు శాంతించారు. అయితే ఇద్దరి గోత్రాలు ఒకటే కావడంతో, ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పెళ్లిచేయడం కుద రదని గ్రామపెద్దలు పేర్కొంటుండటం గమనార్హం.



ప్రేమికుడి ఇంటివద్ద ఆందోళన చేస్తున్న యువతి, రాజకీయ నేతలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మీయ లోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-విజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	45
శ్రీరామ సదనం	18	13
టీటీడీ సదనం	26	17
సౌమిత్రి సదనం	30	11

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : *08743-232467, 7660007671*

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేదన బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎస్	10	08

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

చింతపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ఎఫ్‌డీవో ప్రకాశరావు

ఖమ్మంరూరల్ జనవరి3: ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని చింతపల్లిని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎఫ్‌డీవో ప్రకాశరావు అన్నారు. హైదరాబాదు నగరంలోని జూలపల్లికి చెందిన అటవీ శిక్షణ అధికారులు 26మందితో 15రోజుల విహారయాత్రలో భాగంగా బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతు సైబీరియా కొంగలు ప్రతీఏడాది రావడం సంతోషకరమన్నారు. కొంగలు ఆహారం కోసం వైరా, పాలేరు చెరువులకు వెళుతున్నాయని, చుట్టుపక్కల గ్రామాల్లో కూడా చెరువులు నింపి, వాటికి ఆహారాన్ని అందేలా చూడాలని గ్రామస్థులు కోరారు. కోతుల సమస్యనూ నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ కవిత మాలతి, నాగరాజు, రవికుమార్, సర్పంచ్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనం


తుమ్మలను ఆశీర్వదిస్తున్న పండితులు

దమ్మపేట, జనవరి3: తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆశీర్వచనాలు అందజేశారు. హైద్రాబాద్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త మారగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండితులు మంత్రి తుమ్మలను కలిశారు. నూతన సంవత్సరంలో ఆయన ఆరోగ్యంగా ప్రజాసేవచేస్తూ విజయాలు అందుకోవాలని ఆశీర్వదించారు.



పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	గరిష్ఠం
పత్తి	4,200	5,050
మిర్చి	6,300	8,821
మిర్చి (తాలు)	3,000	4,500
కందులు	3,550	4,025
మిర్చి (ఏసీ)	7,400	9,000
పెసలు	2,500	4,000
మినుములు	-	-
మొక్కజొన్న	1,160	1,160
వేరుశనగ	2,800	3,800

రామయ్యకు ఘనంగా రాపత్తు సేవ

పునర్వసు మండపంలో కన్నులపండువగా వేడుక

భద్రాచలం, జనవరి3: భద్రాచలంలోని శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం రామయ్యకు రాపత్తు సేవ కన్నులపండువగా జరిగింది. గోదావరి నదీతీరంలోని పునర్వసు మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత శ్రీసీతారామచంద్రస్వామి వారిని అందంగా అలంకరించి బాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయం నుంచి తిరువీధిసేవతో మండపానికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం శ్రీకృష్ణాలయంలోని శ్రీగోకుల మండపంలో స్వామి వారికి రాపత్తు సేవ నిర్వహించనున్నారు.

ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేదాశీర్వచనం నిర్వహించారు.


గోదావరి ఒడ్డున రాపత్తు సేవను తిలకిస్తున్న భక్తులు


రాపత్తు సేవ నిర్వహిస్తున్న దృశ్యం

పర్ణశాలలో వైభవంగా రాముని కల్యాణం

దుమ్ముగూడెం: భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం వారి అనుబంధ ఆలయమైన మండలంలోని పర్ణశాల రామాలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. తిరుమంజనం, నూతనవస్త్రాలంకరణ, ఆలయ ప్రదక్షిణ, విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, గోత్రధారణల అనంతరం కల్యాణ క్రతువును నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు భార్గవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


దుమ్ముగూడెంలో సీతారాముల కల్యాణం

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమిర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియొనెల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీస్, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?
ఎ) లిబియా బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీస్, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీస్

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీస్ బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి పర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాచ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలిసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

దత్తత గ్రామానికి కోటి నిధులు: ఎమ్మెల్యే తాటి

- మసీదులు, ఈద్గా అభివృద్ధి
- అంగన్‌వాడీలకు పక్కా భవనాలు

చంద్రుగొండ, జనవరి 3: అశ్వారావుపేట నియోజకవర్గంలో దత్తత గ్రామమైన తిప్పనపల్లి పంచాయతీ అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో రూ.కోటి మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన తిప్పనపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడి వసతులపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల కోరిక మేరకు అవసరమైన పనుల కోసం తీర్మానించారు. మూడు మసీదుల అభివృద్ధి, ఈద్గా నిర్మాణానికి, ముహమ్మద్‌నగర్, తిప్పనపల్లి, వెంకటాపురం గ్రామాల్లో మెరుగైన రహదారులు, రెండు అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాల కోసం కోటి రూపాయలు వెచ్చించేలా తీర్మానించారు. దత్తత గ్రామమైన తిప్పనపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తాటి హామీనిచ్చారు. మైనార్టీలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట సర్పంచ్ ధరావత్ పార్వతి, ఎంపీడీవో మహాలక్ష్మీ, తహసీల్దార్ కనకదుర్గ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోజ్యానాయక్, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లింగయ్య, జూలూరుపాడు సీఐ సంపత్ కుమార్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

వెబ్‌సైట్‌లో నమోదు కాని వాహనాలు సీజ్ చేస్తాం

- రవాణాశాఖ జిల్లా అధికారి కృష్ణారెడ్డి

పాల్వంచ,జనవరి3: యజమానులు తమ వాహనాల వివరాలను తెలంగాణ కార్మిక శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని అలా నమోదు చేయని వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారెడ్డి హెచ్చరించారు. పాల్వంచలోని లారీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం లారీలు, టిప్పర్ల యజమానులతో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. మోటార్ ట్రాన్స్‌పోర్టు యాక్టు 1961 ప్రకారం వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు పొందాలంటే వెబ్‌సైట్‌లో నమోదు తప్పనిసరన్నారు. పర్మిట్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డూప్లికేట్ ఆర్‌సీలు, రుణాలు పొందాలన్నా వెబ్‌సైట్‌లో వివరాల నమోదు అవసరమన్నారు. దీంతో పాటు లారీలు, టిప్పర్లపైన పనిచేసే ఇద్దరు డ్రైవర్ల పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. http.labourtelangana.gov.inలో నమోదు చేసుకోవాలన్నారు. వాహనాల నమోదు చేసుకోకపోతే వాహనాలకు సంబందించిన పనులను కంప్యూటర్ నిరాకరిస్తుందని వాహన యజమానులు దీన్ని గమనించాలని సూచించారు. ఈఅవగాహనా సదస్సులో ఇన్‌స్పెక్టర్ విజయశాంతి, టిప్పర్ల సంఘ అధ్యక్షుడు రాజు, సత్యనారాయణలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న అధికారి కృష్ణారెడ్డి హాజరైన వాహన యజమానులు

గుంపెన హెచ్ కాలనీ వాసి రాముకు డాక్టరేట్



అన్నపురెడ్డిపల్లి, జనవరి3: భద్రాద్రికోత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన హెచ్ కాలనీ వాసి రాము గూడకి డాక్టరేటు లభించింది. కేయూ పరిక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మహేందర్ రెడ్డి పట్టాను అందించారని రాము తెలిపారు. కాకతీయ యునివర్సిటి రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మమత పర్యవేక్షణలో సింథసీస్ బయాలజికల్ ఎవాల్యూయేషన్ అండ్ మాలుక్యులర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ సమ్ న్యూ హెటిరో సైక్లిక్ స్కాఫోల్డ్స్ అనే అంశంపై సమర్పించిన గ్రంథానికి డాక్టరేట్ లభించిందని తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన సీఎస్ఐఆర్, యూజీసీ(నెట్)లో 64వ ర్యాంక్ లభించిందన్నారు. డాక్టరేటు సాధించిన గూడ రామును గ్రామస్థులు, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిదులు అబినందించారు.

భూ నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 3: సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట తెలంగాణ ఆదివాసీ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బట్ట రామకృష్ణ మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 532 కుటుంబాలకు జీఓఎంఎస్ 34 ద్వారా బదిలీ వర్కర్స్ ఉద్యోగాల కేటగిరీలో ఆదివాసులకు ఉద్యోగాలిప్పిస్తామని టేకులపల్లి, మల్లేపల్లి, పద్మగూడెం, కొమ్ముగూడెం, ఎగ్గడిగూడెం ప్రాంతాల్లో స్థానిక ఏజెన్సీ ఆదివాసులను పూర్తిగా తొలగించి సింగరేణి ఓపెన్ కాస్ట్‌గా మార్చారన్నారు. అలా నష్టపోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగావకాశం కల్పిస్తామని ఒప్పుకొన్నారని, ఇందుకు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఆమోదం ఇచ్చిందన్నారు. దానికి విరుద్ధంగా బదిలీ వర్కర్స్ ఉద్యోగాలను లంబాడాలతో భర్తీచేసేందుకు సింగరేణి కుట్ర పన్నుతోందన్నారు. తక్షణమే బదిలీ వర్కర్ల నోటిఫికేషన్‌ను రద్దుచేసి ప్రాజెక్ట్ డిస్‌ప్లేస్‌మెంట్ కుటుంబాలకు బదిలీ వర్కర్ల ఉద్యోగాల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సింగరేణి జీఎం ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు.



సింగరేణి జీఎం ఆనందరావుకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

తెలంగాణ వచ్చింది.. పింఛన్ పోయింది

- ఏడుగురు సంతానం.. ఒంటరి జీవితం
- ఆసరా కోసం అవ్వ ఎదురుచూపులు

'గత ప్రభుత్వ హయాంలో నాకు రూ.200 పింఛన్ వచ్చేది.. తెలంగాణ వచ్చాక అది బంద్ అయింది...' అంటూ వాపోతోంది ఆ అవ్వ. కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతోంది. ఆ ముదుసలి ఆసరా కోసం ఎదురుచూస్తోంది. అధికారులు కనికరించాలని కోరుతోంది.

ములకలపల్లి, జనవరి 3: ఎనిమిది పదుల వయస్సు ఉన్న అవ్వకు ఆసరా అందని పరిస్థితి. ములకలపల్లి మండలంలోని మారుమూల గిరిజన గ్రామం తుమ్మలకుంట ఓ 80 ఏళ్ల వృద్ధురాలు సాయమ్మ రోడ్డు పక్క కంచెలో కట్టెలు ఏరుతూ కనిపించింది. ఆమెను పలుకరించిన 'ఆంధ్రజ్యోతి'కి తన ఆవేదనను చెప్పుకుంది. తనకు ఐదుగురు కొడుకులు, నలుగురు కూతుళ్లని..భర్త పాపయ్య చనిపోయాడని తెలిపింది. ప్రస్తుతం నలుగురు కొడుకులు, ముగ్గురు కూతుర్లలో తను చిన్నబిడ్డ వసంతతో ఉంటున్నానంది. తనకున్న ఎకరంన్నర మెరక భూమిని వర్షాకాలంలో సాగు చేసుకుని ఆపంట తోటే తామిద్దరం బతుకుతున్నామంది. గత ప్రభుత్వ హయంలో తనకు నెలకు రూ. 200 పింఛన్ వచ్చేదని, తెలంగాణ వచ్చిన తర్వాత అది బంద్ అయిందని వాపోయింది. ఆసరా పింఛన్ ఇప్పించాలని పలు సార్లు అధికారుల వద్దకు తిరిగి..తిరిగి మానుకున్నానంది. మీరన్నా చెప్పండి.. అంటూ వేడుకుంది.



అవీ..ఇవీ



ఆటో-బైకు ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు

జూలూరుపాడు, జనవరి3: పడమటనర్సాపురం గ్రామంలో ఆటో-ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సూర్యాపేట జిల్లా మల్లారెడ్డిగూడెం మండలం మేళ్లచెరువు గ్రామానికి చెందిన అజ్మీర రంగారావు అనే యువకుడు సీతారామచంద్రున్ని దర్శించుకోవడానికి ద్విచక్రవాహనంపై భద్రాచలం వెళుతున్నాడు. ఈ క్రమంలో పడమటనర్సాపురం సమీపంలో జూలూరుపాడు వైపు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రంగారావు సహా మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఇడుపుల లక్ష్మణ్‌రావు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ శ్యామ్ సందర్శించి క్షతగాత్రుల వివరాలను నమోదు చేసుకున్నారు. క్షతగాత్రులను కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు.

జెన్కో డైరెక్టర్‌కు ఘన సన్మానం

పాల్వంచ, జనవరి3: జెన్కో డైరెక్టర్ రాధాకృష్ణ, కేటీపీఎస్ ఓఅండ్ఎం చీఫ్ ఇంజనీర్ జాటోత్ సమ్మయ్యను కేటీపీఎస్ కార్మికులు బుధవారం ఘనంగా సన్మానించారు. గత ఏడాది కేటీపీఎస్‌లో ఉద్యోగాలు పొందిన కార్మికులకు జెన్కో బుధవారం నోషనల్ ఇంక్రిమెంట్లు, ఉద్యోగోన్నతులు ప్రకటించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

8న నిరుద్యోగ పాదయాత్ర

కొత్తగూడెం టౌన్, జనవరి3: జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని టీజేఏసీ ఆధ్వర్యంలో ఎనిమిదో తేదీన భద్రాచలం నుంచి ప్రారంభమై తొమ్మిదిన కొత్తగూడెంలో ముగిసే నిరుద్యోగ పాదయాత్రను జయప్రదం చేయాలని టీజేఏసీ జిల్లా ఛైర్మన్ మల్లెల రామనాథం పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఆర్యవైశ్య సత్రంలో బుధవారం జరిగిన రౌండ్‌టేబుల్ లో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్లు దాటినా ప్రభుత్వపాలన ఇంత వరకు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల సమస్యలపై రెండు రోజుల పాటు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ కన్వీనర్ దేవదాసు, నబి, భూక్యా రవినాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకట్, సీపీఐ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టీపీఎఫ్ చార్వాక, దళిత ఐక్యవేదిక నాయకులు జెబి.శౌరి, తుడుందెబ్బ నాయకులు వాసం రామకృష్ణ పాల్గొన్నారు.

సీహెచ్‌పీకి రూ. లక్ష బహుమతి

ఇల్లెందుటౌన్, జనవరి3: సింగరేణి ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీ(కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంట్)కి బుధవారం సింగరేణి సీఅండ్ఎండీ లక్ష రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను ఇల్లెందు ఏరియా ఎస్‌వోటూ జీఎం మల్లేల సుబ్బారావు ఇల్లెందులో సీహెచ్‌పీ ఇంజనీర్ క్రిష్టఫర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌వోటూ జీఎం మల్లేల సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్‌లో సింగరేణి చరిత్రలోనే ఇల్లెందు సీహెచ్‌పీ అత్యధికంగా బొగ్గు రవాణా చేసి చరిత్ర సృష్టించిందని వివరించారు. ఈ రికార్డుకుగాను సంస్థ అధికారి శ్రీధర్ లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు, డీజీఎం ఫైనాన్స్ రామకృష్ణ, నాణ్యతా అధికారి ఎస్‌కే.నాజిబాష, సుధాకర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సమ్మక్క - సారలమ్మ జాతర



చంద్రుగొండ, జనవరి3: మండలంలోని మద్దుకూరు గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతరను బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివాసీల జాతర వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జాతర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పలుగ్రామాల వారు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

రెండున్నరేళ్లుగా 'కు.ని'కిపోటే..!

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిలిచిన ఆపరేషన్లు
- ప్రైవేటుకు తరలుతున్న గిరిజనులు
- ఖర్చుల భారంతో అవస్థలు పడుతున్న వైనం
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు



వినాయకపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అశ్వారావుపేట రూరల్, జనవరి3: చిన్న కుటుంబం చింతలేని కుటుంబం.. ఎన్నో ప్రయోజనాలు అంటూ నిత్యం ప్రకటనలు చేసే వైద్యఆరోగ్యశాఖ ప్రధానమైన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లనే మరిచింది. మండలంలో గడిచిన రెండున్నర ఏళ్లుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయకపోవటంతో కొందరు తిరిగి గర్భం దాల్చి ఇబ్బందులు పడుతుంటే.. మరికొందరు ప్రైవేటుకు వెళ్లి సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. పెరుగుతున్న జనాభా నియంత్రణకు చేయాల్సిన కు.ని చికిత్సలనే వైద్యశాఖ మరవడంతో.. ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఏటా 170వరకు ఆపరేషన్లు

మండలంలో వినాయకపురం, గుమ్మడివల్లి ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నాయి. ఆయా పీహెచ్‌సీల పరిధిలో ఏటా 170వరకు ఆపరేషన్లు చేయాలి. గతంలో గ్రామాల్లో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పించి, ఆపరేషన్లు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం ద్వారా రూ.900వరకు ప్రోత్సాహకం చెల్లించి మందులు కూడా అందించేవారు. రెండున్నరేళ్లుగా ఆపరేషన్లే చేయటం లేదు. గతంలో ఎస్పీహెచ్‌వోగా పనిచేసిన పద్మజా రాణి ప్రత్యేక శిబిరాలు నిర్వహించి మహిళలకు కు.ని ఆపరేషన్లు చేసేవారు. క్లస్టర్ వ్యవస్థ రద్దు కావటంతో ఎస్పీహెచ్‌వో వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లారు. అనాటి నుంచి నేటివరకు మండలంలో ప్రభుత్వపరంగా ఒక్క కు.ని ఆపరేషన్ జరగలేదు. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 450ఆపరేషన్లు చేయాలి. సర్జన్ లేకపోడంతో చికిత్సలు పూర్తిగా నిలిచాయి.

ప్రైవేటుకు వెళ్లడం, లేదా గర్భం దాల్చటమే..

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేసేందుకు సర్జన్ లేకపోవటంతో గిరిజనులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకతప్పటం లేదు. ప్రైవేటులో ఒక్కో ఆపరేషన్‌కు రూ.3వేల వరకు ఖర్చు అవుతుంది. పేదలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటుకు వెళ్లి ఆపరేషన్ చేయించుకుంటున్నారు. కొందరు తర్వాత చేయించుకుందాం అనుకుంటూ తిరిగి గర్భం దాల్చుతున్నారు. మరికొందరు అవగాహన రాహిత్యంతో గర్భనిరోధక మాత్రలు వాడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. గత్యంతరం లేక సుదూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు.. సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం వంటి ప్రాంతాలకు వెళ్లి మహిళలు ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. అధికారులు స్పందించి మండలానికి వెంటనే ఒక సర్జన్‌ను కేటాయించి పూర్తిస్థాయిలో ఆపరేషన్లు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సర్జన్ లేకపోవటంతోనే..

ప్రసాద్, వైద్యుడు, వినాయకపురం



పీహెచ్‌సీల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిచిపోవటానికి ప్రధాన కారణం సర్జన్ లేకపోవటమే. ఈ విషయంపై ఉన్నతాధికారులకు పలుమార్లు తెలియజేశాం. అయినా కేటాయించలేదు.

అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరు

మందకృష్ణను విడుదలచేయాలి: ఎమ్మార్పీఎస్

చంద్రుగొండ, జనవరి3: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, గద్దల విజయ్, శ్రీనివాసరావు, యేసోబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్: అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరని, మంద కృష్ణ మాదిగను వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయుకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సీతా రాముడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నార్లపాటి సత్యం, ఏలెటి ఫకీరయ్య, శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటలో..

10న చిలకలగండి దుకాణాలకు వేలంపాట

అశ్వారావుపేట: జనవరి3: మండల పరిధిలోని వినాయకపురంలో వేంచేసిఉన్న చిలకలగండి ముత్యాలమ్మ జాతరలో దుకాణాల ఏర్పాటుకు 10వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్టు ఆలయమేనేజర్ శేషయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి 15నుంచి 19వ తేదీ వరకు అమ్మవారి జాతర జరగుతుందన్నారు.

ప్రయోగాలతోనే ఉత్తమ ఫలితాలు: ఎంఈవో

అశ్వారావుపేట రూరల్, జనవరి3: ప్రయోగాలు చేస్తూ విద్యను అభ్యసించటం ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలను సాధించవచ్చని ఎంఈవో పి.కృష్ణయ్య సూచించారు. బుధవారం ఆయన నారాయణపురం పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు.

లంబాడాలను తొలగించే వరకు పోరాటం

అశ్వారావుపేట టౌన్, జనవరి3: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదని ఆ దివాసీ సంఘాల జేఏసీ మండలాధ్యక్షుడు పొట్టా జోగారా వు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లంబాడాలతో ఆదివాసీలకు తీరని నష్టం వాటిల్లిం దన్నారు. ప్రసాద్, రమేష్, లక్ష్మినారయణ, పాల్గొన్నారు.

'దొడ్డి నిర్మాణం ప్రారంభించగానే బిల్లుల చెల్లింపులు'



లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

అశ్వారావుపేట రూరల్, జనవరి3: మరుగుదొడ్డి ప్రారంభించగానే.. ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు చేస్తామని ఎంపీడీవో దివి శ్రీలలిత, జడ్పీటీసీ అంకత మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని ఆసుపాకలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పొట్టా రాజులు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి 20మంది లబ్ధిదారులకు బిల్లుల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నందిపాడు సర్పంచ్ కారం ఎర్రయ్య, ఈవోఆర్డీ దేవరాజ్, కార్యదర్శి గోపి, ఏపీవో శ్రీనివాస్, సిబ్బంది మనోహర్, ముత్తారావు పాల్గొన్నారు.

జిల్లాలో ఆదర్శంగా నిలవాలి

చంద్రుగొండ, జనవరి3: మండలంలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించి జిల్లాలో ఆదర్శం కావాలని మండల ప్రత్యేక అధికారి బాలశౌరి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 3378 మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని మార్చి కల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈవోఆర్డీ లక్ష్మీరమాకాంత్, ఏపీఓ ఉదయశ్రీ, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మపేట ఎంపీడీవోగా సుభాషిణి



దమ్మపేట, జనవరి3: దమ్మపేట మండల అభివృద్ధి అధికారిగా చిట్యాల శుభాషిణి బుధవారం విధుల్లో చేరారు. సుభాషిణి భద్రాచలంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయరాలిగా పనిచేస్తూ 2016లో గ్రూప్-2 సాధించి ఎంపీడీవోగా నియమితులయ్యారు. తొలిసారిగా దమ్మపేటలో విధుల్లో చేరారు. గత సంవత్సరం 2017 జనవరి 31వ తేదీన నాటి ఎంపీడీవో పద్మావతి ఉద్యోగ విరమణ చేయగా.. నాటినుంచి ఈవోఆర్డీ నాగేశ్వరరావు పూర్తి అదనపు బాధ్యలతో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు.

'టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

అశ్వారావుపేట, జనవరి3: టీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు ఉప్పల మురళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వినాయకపురం కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు మైలవరపు మల్లిఖార్జునరావు టీఆర్ఎస్‌లో చేరారు. 2019 ఎన్నికల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అంకత మల్లిఖార్జునరావు, సర్పంచ్ పొట్టా రాజులు, ఉప్పల మహేశ్వరరావు, ఉప్పల ప్రసాద్, లోకం సాంభశివరావు, మోహనరావు, ఉప్పల సతీష్ పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సేవచేయాలి: సీఐ



మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

అశ్వారావుపేట టౌన్ జనవరి3: కులమతాలకు అతీతంగా అందరూ సేవ కార్యక్రమాల్లో ముందుండాలని సీఐ అబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం రోడ్డులోని సాయిరంగా పంక్షన్ హాల్‌లో మున్నూరు కాపు సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను అయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఉపాధ్యాయుల సూర్యప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, సంగీతం బుల్లియ్య, మద్దాల నాగేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, కర్నాటి రాధ, కట్టా శ్రీను, బండి సురేష్, ఎస్‌టిడి ప్రసాద్, కుడుముల రంగారావు, శాఖ చక్రధరరావు, సత్యనారాయణ, నరల శంకర్, కొల్లు నాగు, నిమ్మల పుల్లారావు, కట్టా సుబ్బరావు, గెదేల సురేష్, చెన్నూరి, రామకృష్ణ, చిన్నంశెట్టి సత్యనారాయణ, శీలం శివ, పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



అశ్వారావుపేటలో...



ములకలపల్లిలోమాట్లాడుతున్న ఎంఈవో

అశ్వారావుపేట టౌన్, జనవరి3: సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రింగ్ రోడ్డులోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి జయంతిని జాతీయ మహిళ దినోత్సవంగా ప్రకటించాలని మహిళ ఉపాధ్యాయరాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తుమ్మారాంబాబు, ఫకీరయ్య, ప్రసాద్, ఎల్ వెంకటేశ్వరరావు, ఊడా లక్ష్మినారాయణ, తాళం సూరి, బాబురావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పేరం నాగాబు, ఆరేపల్లి వసంతరావు,చ వేముల ప్రతాప్, ప్రవీణ్, వంశీ, హతీరాం, నక్షత్రమణి, షర్మిలా, హరినాధ్ బాబు, సురేష్, సునీత, ఉషా, పాల్గొన్నారు.

దమ్మపేట: యూటీఎఫ్, జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. దమ్మపేట సీపీఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎంఈవో లక్ష్మి, సునీత, ఆరోగ్యం, భూలక్ష్మి, తిరుపతిరావు, రమేష్, రవికుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ములకలపల్లి: ములకలపల్లి కేజీబీవీ, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ స్వరూపరాణిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీరామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, రజని, సత్యనారాయణ, హెచ్ఎం రమా, అశోక్, శ్రీనివాస్, జాని, కిషోర్, హన్మంతరావు, అమ్మాజీ, సరళ, నాగమణి పాల్గొన్నారు.

భావ స్వేచ్ఛ లేకుండాపోయింది

- పాలనలో అక్కడ మోదీ.. ఇక్కడ కేసీఆర్ విఫలం
- దేశంలో నోట్ల రద్దు.. పెద్ద కుంభకోణం
- 25న ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ ఏర్పాటు
- సీపీఎం జిల్లా మహాసభల్లో తమ్మినేని

భద్రాచలం టౌన్, జనవరి 3: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక భావాస్వేచ్ఛ లేకుండా పోయిందని, ప్రశ్నించే వారిని అణిచివేస్తున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. భద్రాచలంలో రెండురోజులపాటు జరిగే ఆపార్టీ జిల్లా ప్రథమ మహాసభలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మతోన్మాదానికి అనుకూలంగా రాజ్యాంగ సవరణకు కుట్ర జరుగుతోందన్న ఆయన.. రాజ్యాంగంలోని లౌకికవాదమనే పదాన్ని తొలగింపజేసే కుట్ర జరుగుతోందని.. ఇది దేశానికి ప్రమాదకరమన్నారు. నోట్ల రద్దదతో భారీ కుంభకోణానికి పాల్పడిన మోదీ.. ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశాడని ఆరోపించారు. నల్లధనాన్ని బయటకు తీస్తామని, పేదల కుటుంబానికి బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి.. 15 పైసలు కూడి జమ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ పెద్దోళ్ల కోసమేనని ఎద్దేవా చేశారు. దేశంలో అరాచకాలు పెరిగి పోయాయని, జర్నలిస్టులను, మేదావులను రచయితలను దారుణంగా హత్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక ఎన్నో ఆశలు.. ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ అభివృద్ధి కాకపోగా నీళ్లు, నిధులు నియామకాల కోసం ఆశపడ్డ యువతకు నిరాశే మిగిల్చారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ, ఖనిజ సంపదను దోచుకునేందుకే గిరిజన భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. పంటలకు గిట్టు బాటు ధరల్లేక రైతు ఆత్మహత్యలు తీవ్రంగా పెరిగాయని, వాటిని నివారించకుండా.. వారికి మాయమాటలు చెబుతూ పంటల కోసం రూ.4వేలు ఇస్తామని హామీ ఇవ్వడం విడ్డూరమన్నారు. ఈనెల 25న రాజకీయ ప్రజా సంఘాలతో బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్ రాజకీయ పార్టీ అవతరించబోతున్నట్లు ప్రకటించారు.

ఈ మహాసభల్లో సీ పీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు, బి.వెంకట్, నాయకులు రాజారావు, సాయిబాబా, బండారి ర వికుమార్, హైమావతి, ఖమ్మం జిల్లా కార్యాదర్శి నున్నా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు ప్రారంభం

సీపీఎం జిల్లా ప్రథమ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కుంజా బోజ్జి పతాకావిష్కరణ చేయగా... అనంతరం పలువురు నేతలు అమరుల స్తూపానికి నివాళులర్పించారు. మహాసభల సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ప్రజానాట్యమండలి కళాకారులు షాట్-2018 పేరుతో వీధి నాటికలు, ధూంధాం కార్యక్రమాలను నిర్వహించారు. మహాసభలో కళాకారుల పాటలు అలరించాయి. కాగా ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డా.జీవీవీ సుదర్శన్‌రావు వ్యవహరించగా.. తొలి రోజు సమావేశాలకు ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మర్లపాటి రేణుక, కొక్కేరపాటి పుల్లయ్య, నభిలు అధ్యక్షత వహించారు. ఈ మహాసభలు శుక్రవారం ముగియనున్నాయి.



మహాసభలో ప్రసంగిస్తున్న తమ్మినేని

జిల్లా కార్యదర్శి పదవి ఎవరికి దక్కేనో...?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఎం ప్రథమ మహాసభలు భద్రాచలంలో నిర్వహిస్తున్న క్రమంలో కీలక ఘట్టమైన పార్టీ కార్యదర్శి పధవికి గురువారం ఎన్నిక జరుగనుంది. రెండోరోజు జిల్లా కార్యదర్శి ఎన్నికను నిర్వ హించనున్నారు. జిల్లా కార్యదర్శి పదవికి పలువురి పేర్లు ప్రచా రంలో ఉన్నప్పటికి ఇరువురి మధ్య పోటీ ఉన్నట్లు సమాచారం. దీంతో జిల్లా కార్యదర్శి ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. వాస్తవానికి ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్యను వయోభారం రీత్యా మరోసారి ఎన్నుకునే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రేసులో రాష్ట్ర కమిటీ సభ్యుడు భద్రాచలం డివిజన్‌కు చెందిన మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీకి సేవలందించడంతో పాటు అనుభంద సంఘాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న మచ్చాకు అవకాశం అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.



నేతలకు నివాళులర్పిస్తున్న పోతినేని సుదర్శన్‌రావు



మహాసభలో కళాకారుల ప్రదర్శన



మహాసభకు హాజరయిన ప్రతినిధులు

వైద్యశాలను రద్దు చేస్తే అడ్డుకుంటాం

టీబీజీకేఎస్ నేత కనకరాజు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఇల్లెందుటౌన్,జనవరి3: బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లెందు ఏరియాలో ఉన్న ప్రధాన వైద్యశాలను రద్దు చేస్తే తీవ్రంగా అడ్డుకుంటామని టీబీజీకెఎస్ ఉపాధ్యక్షులు ఆకునూరి కనకరాజు హెచ్చరించారు. బుధవారం ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాల ను సందర్శించారు. ఈ నెల 1న ఆంధ్రజ్యోతిలో ఏరియా వైద్యశాల రద్దు అనే శీర్షికన వార్తా కధనం ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు బుధవారం వైద్యశాలను సందర్శించి పరిశీలించారు. వైద్యశాలలో సౌకర్యాల రద్దుతోపాటు ఇతర సౌకర్యాలను ఎందుకు రద్దు చేశారం టూ వైద్యులను నిలదీశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ.. బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లెందులో కార్మికుల సంఖ్య తగ్గుతుందనే నెపంతో వైద్యశాలలో సౌకర్యా లు కల్పించకుండా యాజమాన్యం రద్దు చే యడం సరికాదన్నారు. వైద్యులకు కాల్‌డ్యూటీ కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల ప్రజలక్కూడా వైద్యసౌకర్యం కల్పించాల్సి వుండగా అధికారులు వైద్యంలో కోతలు విధించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాధ్, లింగాల జగన్నాధం, జే. వెంకటేశ్వర్లు, సర్వన్, సకినాల రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



వైద్యశాలను సందర్శించిన దృశ్యం

అంగన్‌వాడీ.. ఆగమాగం..!

- నిర్వహణలో లోపాలెన్నో
- 841 కేంద్రాలు అద్దె భవనాల్లోనే
- సమయం పాటించని సిబ్బంది
- చిన్నారులకు అందని మెనూ
- మాతా,శిశు సంరక్షణ చర్యలూ అంతంతమాత్రమే
- అధికారుల పర్యవేక్షణ లేమి కారణం

కొత్తగూడెం టౌన్, జనవరి 3: మాతాశిశు సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు.. అవస్థల మధ్య సాగుతున్నాయి. మౌలిక సదుపాయాలు లేక.. సొంతభవనాల్లేక కునారిల్లుతున్నాయి. జిల్లాలో 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,434 ప్రధాన అంగన్‌వాడీలు, 626 మినీ అంగన్‌వాడీలుండగా... 754 కేంద్రాలకు మాత్రమే భవనాలున్నాయి. మిగతా పాఠశాలలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇక అశ్వారావుపేట, బూర్గంపాడు, చంద్రుగొండ, చర్ల, దమ్మపేట, దుమ్ముగూడెం, కొత్తగూడెం అర్బన్, మణుగూరు, పాల్వంచ, టేకులపల్లి, ఇల్లెందు ప్రాంతాల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టల పరిధిలో పాఠశాలల నిర్వహణ కష్టతరంగా మారింది.

● జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ మొత్తం 77,263మంది విద్యార్థులు అంగన్‌వాడీలకు వస్తున్నారు. ఏడు నెలల వయస్సున్న పిల్లలకు 9,833, ఏడు నెలల నుంచి సంవత్సరం వయసున్న విద్యార్థులు 9,483, ఏడాది నుంచి మూడేళ్లలోపువారు 25,724మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్ల వయస్సున్న వారు 32,223మంది ఉన్నారు. విద్యార్థులతోపాటు 11 ప్రాజెక్టుల పరిధిలో 11మంది సీడీపీవోలు, అసిస్టెంట్ సీడీపీవోలు 18మంది పనిచేయాల్సి ఉండగా 13 మంది మాత్రమే పని చేస్తున్నారు. సూపర్‌వైజర్లు 84మంది భర్తీ కావలసి ఉండగా, ప్రస్తుతం 48మంది మాత్రమే పనిచేస్తున్నారు. జిల్లాలో మెయిన్ అంగన్‌వాడీలు 1,434ఉండగా, 1,358మంది మాత్రమే పనిచేస్తున్నాయి. మినీ అంగన్‌వాడీలు 626ఉండగా, 501 మాత్రమే పనిచేస్తున్నాయి.

సమయం పాటించని సిబ్బంది.. ఏజెన్సీ ప్రాంతాల్లో, గిరిజన పల్లెల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సరిగా నిర్వహించడంలేదు. ఆపాఠశాలల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలూ సమయం పాటించడంలేదు. ఉదయం 9.30 గంటలకు అంగన్ వాడీలను తెరచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా.. ఉదయం తూతు మంత్రంగా తెరచి మధ్యాహ్నంలోపు మూసివేసి సొంత పనుల్లో నిమగ్నమ వుతున్నారన్న విమర్శలున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేదన్నదానికి ఇదే నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనల అమల్లో నిర్లక్ష్యం.. ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ఓ వైపు కృషిచేస్తూనే... మరోవైపు సిబ్బంది వేతనాలు కూడా పెంచింది. కానీ నిబంధనల అమల్లో నిర్లక్ష్యం ప్రస్ఫుటిస్తోంది. ఆరోగ్యలక్ష్మీ పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారంగా పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉంది. కానీ కొన్ని అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న సరుకులు కొన్ని గుట్టు చప్పుడు కాకుండా బజారులో విక్రయానికి, కొంత సొంతానికి వాడుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోడిగుడ్లు, బియ్యం, నూనె తదితర అంగన్‌వాడీ సరుకులు బజారులో విక్రయించి కొందరు సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని సమాచారం. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే అంగన్‌వాడీ బడులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు, సీడీపీవోలు.. అవేమీ పట్టించుకోకపోవడంతో.. కొన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీ బడుల తాళాలు కూడా తెరవడంలేదు. అయితే సిబ్బంది అధికారులకు చూపించే విద్యార్థుల హాజరు నమోదు శాతం గణాంకాల్లో మాత్రం గణనీయంగా ఉంటున్నా.. వాస్త వంలో మాత్రం నలుగురు, ఆరుగురు విద్యార్థులు మాత్రమే కొన్ని అంగన్‌వాడీ బడులకు వస్తున్నారు. హాజరు మాత్రం నూరు శాతం వేస్తూ... అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. రిజిస్టర్లలో 20నుంచి 25మంది విద్యార్థులు వస్తున్నట్టు నమోదుచేసి పూర్తిగా హాజరు వేస్తూ... కాకి లెక్కలు చూపుతున్నారు. అంగన్‌వాడీ బడుల్లో పూర్తిస్థాయిలో విద్యార్థులు రావడంలేదని బహిరంగ విమర్శ వినిపిస్తుంది. అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశ్యంతో మెనూను ప్రవేశపెట్టి ఆ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాల్సి ఉంది. విద్యార్థుల చేతికి కోడిగుడ్లు ఇచ్చి ఇళ్లకు పంపిస్తూ.... బడులను మధ్యాహ్నానికే మూసివేసి దర్జాగా చేతులు దులుపుకొంటు న్నారన్న విమర్శలున్నాయి.

పాలు, గుడ్ల సరఫరాలో జాప్యం..

అంగన్‌వాడీ బడులు సమర్థవంతంగా నిర్వహించే క్రమంలో.. సరుకుల సరఫరాలో జాప్యం సిబ్బందికి ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. కొన్ని సందర్భాల్లో రెండు నుంచి మూడు నెలల పాటు సిబ్బంది సొంతంగా ఖర్చులు భరించి పాలు, కోడిగుడ్లు కొనుగోలుచేసి పిల్లలకు ఇస్తున్నారు. దీంతో వారిపై ఆర్థిక భారం పడుతోంది. పాలు, గుడ్లు సరఫరా చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అప్పజెప్పింది. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ... క్రమంగా సరఫరా చేయడంలో చేతులెత్తేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీ సరుకులను ఒకే కేంద్రంలో దిగుమతిచేసి వెళ్లిపోతున్నారు.

అంగన్‌వాడీ పాఠశాలల బలోపేతానికి కృషి..

ఝాన్సీ లక్ష్మీబాయి, మహిళా శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారి



జిల్లాలో అంగన్‌వాడీ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తున్నాం. అంగన్‌వాడీల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోక తప్పదు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపాం. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించేందుకు సీడీపీవోలు, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు.. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నాం. పాలు, కోడిగుడ్ల సరఫరా కొన్ని సందర్భాల్లో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. దీని వెనుక ఆయా సరుకుల ధరలు పెరగడంతో కాంట్రాక్టర్లు కొంత ఇబ్బందికి గురవుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన ధరలు మాత్రమే చెల్లిస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్‌వాడీల నిర్వహణపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నాం. సిబ్బంది, ఆయాలు సమయం పాటించడం లేదని వస్తున్న ఆరోపణలపై దృష్టిసారించి.. పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తాం.



రంగులు వేయండి

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.కొంగ
2.CRANE
3. बगुला

పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.


జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు





చుక్కలు కలపండి

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

నేర్చుకుందాం! Anger = కోపం

పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

జవాబులు


జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ : నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ : అరుగు

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి

'భగీరథ'తో తాగునీటి కష్టాలకు చెక్

- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి
- పాలేరు సెగ్మెంట్ సందర్శన


ఖమ్మం జిల్లా జీళ్లచెర్వులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పరిశీలిస్తున్న దృశ్యం

కూసుమంచి, జనవరి 3: రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ పాలేరు సెగ్మెంట్‌ను ఆయన సందర్శించారు. పాలేరు జలాశయం ఆవరణలో నిర్మించిన ఇన్‌టెక్‌వెల్ పంప్‌హౌజ్, జీళ్లచెరువులో నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ట్రయల్‌రన్ నడుస్తుండగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 సెగ్మెంట్లలో పథకం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 12 సెగ్మెంట్లలో నిర్మాణం తుదిదశకు చేరుకుందని త్వరలో రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఇరుజిల్లాల్లోని 40 మండలాల పరిధిలో 2,658 గ్రామాలకు 25లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంగా భగీరథ నిర్మాణం జరిగినట్లు తెలిపారు. అన్ని గ్రామాలకు పైప్‌లైన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాలేరు సెగ్మెంట్ పరిధిలో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలతో పాటు, మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు అందుతుందన్నారు. తిరుమలాయపాలెం మండలానికి మాదిరిపురం వద్ద నిర్మించిన హెడ్‌వర్క్స్ నుంచి తాగునీరు అందుతుందన్నారు. ఒక్కో వ్యక్తికి 100 నుంచి 130 లీటర్ల చొప్పున 90 ఎంఎల్‌డీ నీటిని అందిస్తామన్నారు. పాత ఆర్‌డబ్ల్యూఎస్ పథకంతో సంబంధం లేదని మొత్తం కొత్త పథకం నిర్మాణం జరుగుతుందని ఈఎన్‌సీ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో దాదాపు సంక్రాంతి దాటిన తర్వాత పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఇందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో శ్రమిస్తోందని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈ శ్యామ్‌రావు, డీఈ మాణిక్‌రావు, పుష్పలత, ఏఈ మురళీకృష్ణ గజ ఇంజనీరింగ్ మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మం జిల్లా పాలేరులో ఇన్‌టెక్‌వెల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

భద్రాచలం ఏరియా వైద్యశాలకు

త్వరలో వంద పడకల ఎంసీహెచ్ భవనం

- కాయకల్ప అధికారుల బృందం ముఖ్య ప్రతినిధి డాక్టర్ అశోక్‌కుమార్
- వైద్యశాలను తనిఖీ చేసిన బృందం

భద్రాచలం, జనవరి 3: ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక వసతులు, సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది నియామకాలు, ఇతరాత్ర అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని, భద్రాచలం ఏరియా వైద్యశాలకు త్వరలో 100పడకల ఎంసీహెచ్ భవనం, డయాలసిస్ సెంటర్ రానుందని కాయకల్ప అధికారుల బృందం ముఖ్య ప్రతినిధి డా.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. భద్రాచలంలో బుధవారం ప్రభుత్వ ఏరియా వైద్యశాలను కాయకల్ప అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా డా.అశోక్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యవిధాన పరిషత్ పరిధిలోని 11 ఏరియా వైద్యశాలలను ఎంపిక చేసి వాటిలో ఉత్తమమైన వైద్యశాలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రథమ స్థానంలో ఉన్న వైద్యశాలకు రూ.25 లక్షలు, ద్వితీయ స్థానం వైద్యశాలకు రూ.10లక్షలు అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాయకల్ప అవార్డులను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా పేదలకు అధునాతన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఇప్పటికే ఎన్నో ఆధునిక వైద్యపరికరాలు అందుబాటులోకి రాగా.. త్వరలో 100 బెడ్ ఎంసీహెచ్ భవనం, డయాలసిస్ సెంటర్ రానుందని తెలిపారు. భద్రాచలం వైద్యశాల మరోసారి ప్రథమం వచ్చే అవకాశం లేకపోలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన కాయకల్ప బృందం

భద్రాచలం ఏరియా వైద్యశాలను బుధవారం కాయకల్ప అధికారుల బృందం పరిశీలించింది. డా.అశోక్‌కుమార్, డా.ఉమా శంకర్, డా.శ్రీకృష్ణ, డా.ప్రదీప్‌లతో కూడిన ఈ బృందం ఏరియా వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఏరియా వైద్య శాలలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్యం, పారిశుధ్యం, మందులు, వైద్య పరీక్షలు ఏవిధంగా నిర్వహిస్తున్నది స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా.ఎంవి కోటిరెడ్డి, ఆర్.ఎం.ఓ డా. చావా యుగందర్‌లతో వివిధ అంశాలపై మాట్లాడారు. అలాగే సిబ్బందితో వారు ఏవిధంగా రోగులకు సేవలందిస్తున్నది. వ్యర్థాలను ఏవిధంగా భద్రపరుస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

● రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

సెమీస్‌కు ఖమ్మం మహిళా జట్టు

ఖమ్మంస్పోర్ట్స్, జనవరి 3: జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్, సర్దార్‌పటేల్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సెమీస్‌కు చేరాయి. పోటీల రెండోరోజు లీగ్, క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లను నిర్వహించారు. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం మహిళల జట్టు కరీంనగర్ జట్టుపై 43-42 స్కోరుతేడాతో గెలుపొంది సెమీస్‌కు చేరింది.





పురుషుల క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు 52-38 స్కోరు తేడాతో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరింది. పోటీలను జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎంవీ రమణ, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పీవీ రమణ తదితరులు సమీక్షిస్తున్నారు.

'గూడెం'లో రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ పోటీలు ప్రారంభం

- లీగ్ పోటీల్లో పాల్గొన్న నాలుగు జిల్లాల జట్లు
- ఉమ్మడి జిల్లా జట్ల విజయం

కొత్తగడెఎం పోస్టాఫీస్ సెంటర్, జనవరి 3: కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) స్మారక రాష్ట్రస్థాయి తెలంగాణ టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలకు నాలుగు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. తొలి మ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూర్యాపేట జిల్లాల మధ్య జరిగిన పోటీలను ఉమ్మడి జిల్లాల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు (వెంకట్) ప్రారంభించారు. నిర్ణీత 20 ఓవర్లకు జరిగిన తొలి మ్యాచ్‌లో సూర్యాపేట జట్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓడించి విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 194 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టులో సత్య 52 అత్యధిక పరుగులు సాధించగా, నందు రెడ్డి 40, సాయికుమార్ 33, డేవిడ్ 28 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన సూర్యాపేట జిల్లా జట్టు నిర్ణీత 20ఓవర్లలో 94/9 తక్కువ స్కోరుకే పరిమితమై ఓటమి పాలైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టులో బౌలింగ్ విభాగంలో స్పిన్నర్ సాయి వంశీ నాలుగు ఓవర్లలో 20పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. మరో బౌలర్ నందురెడ్డి 13 పరుగులు ఇచ్చి 3వికెట్లు తీశాడు. సూర్యాపేట జట్టులో బి.అనిల్ 22 పరుగులు సాధించాడు. అనంతరం ఖమ్మం - మహబూబాబాద్ జిల్లాల జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఖమ్మం జిల్లా జట్టు 195పరుగులు సాధించి 6 వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో రవి సుమంత్ 58, శ్రీనివాస్ 56 అత్యధిక పరుగులు చేశాడు. అభిలాష్ 30 పరుగులు నాటౌట్‌గా నిలిచాడు. మహబూబాబాద్ జిల్లా జట్టు బౌలింగ్ విభాగంలో సుధీర్‌రెడ్డి 30 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు సాధించారు. మహబూబాబాద్ జట్టు 113 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఖమ్మం జిల్లా జట్టు బౌలింగ్ విభాగంలో 19 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు, అభిలాష్ 5 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశారు. తొలి రోజు విజే తలుగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా జట్లు నిలిచాయి. రెండవ రోజు భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్, ఖమ్మం - సూర్యాపేట తలపడతాయని జిల్లా క్రికెట్ కోచ్ సన్నీ సోబర్స్ తెలిపారు.


టాస్‌వేసి ప్రారంభిస్తున్న జిల్లా క్రికెట్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు


భద్రాద్రి కొత్తగూడెం - సూర్యాపేట జట్ల మధ్య మ్యాచ్‌లో బ్యాటింగ్ దృశ్యం

శీతలం.. జర పదిలం

- చలిగాలితో చుట్టేస్తున్న రోగాలు
- ముందు జాగ్రత్తతోనే అనారోగ్యానికి చెక్



ఏ జాగ్రత్తలు తీసుకోవాలి..?

- అతివేడి, అతి చల్లని నీటితో స్నానం చేయకూడదు. గోరువెచ్చని నీటితో స్నానం చేసి, పొడి గుడ్డతో తుడుచుకున్నాక కొబ్బరి నూనె రాసుకోవాలి.
- మంచు కురిసే వేళలో ఆరుబయట నడక, వ్యాయామం మంచిదికాదు. చల్లగాలి, మంచు, ప్రభావం చర్మంపైనా, గొంతు, ఊపిరితిత్తులపైనా చూపుతుంది.
- బయటకు వెళ్లేటప్పుడు ప్రయాణ సమయంలో చలిగాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ముక్కుకి పరిశుభ్రమైన వస్త్రం కట్టుకోవాలి. దగ్గు, జలుబు దూరం చేసుకోవచ్చు.
- ఆస్తమా, ఇతరత్రా ఊపిరితిత్తుల వ్యాధులున్నవారు ఇంట్లోనే వ్యాయామం చేసుకోవడం ఉత్తమం.
- ఏసీ, ఫ్రిజ్‌లు వాడకూడదు. ఫ్రిజ్ ఉపయోగించినా నిల్వ ఉన్న పదార్థాలు తినకూడదు. తప్పని పరిస్థితుల్లో ఏసీ వాడితే 26, 28 డిగ్రీలు పెట్టుకోవాలి.
- ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. దీనివల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాచి చల్లార్చిన నీటినే తాగాలి.
- శరీరంపై చల్లగాలి ప్రభావం లేకుండా వీలైనంత వరకు ఒంటిపై దుస్తులు వేసుకోవాలి. మరీ చలిగా ఉంటే స్వెట్టర్ ధరించడం మంచిది.
- అవకాశం ఉన్నవారు గదిలో హీటర్లు వాడాలి. గదిని ఎప్పుడూ వెచ్చగా ఉంచుకోవాలి. గదిని వేడిగా ఉంచేందుకు కుంపట్లు పెట్టకూడదు. దీని నుంచి వెలువడే పొగతో సమస్యలు వస్తాయి.
- ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలి. నీటిని కూడా ఎక్కువగా తాగాలి. కూల్‌డ్రింక్‌లు, ఐస్‌క్రీంలకు దూరంగా ఉండాలి.
- దోమలను నిరోధించే సాధనాలు వాడాలి. అవకాశం లేనివారు దోమతెరలు వాడుకోవడం మంచిది.
- పోషకాహారాన్ని తీసుకోవడం మంచిది. పిల్లలకు క్రమంతప్పకుండా ఉడికించిన గుడ్డును తినిపించాలి. దీనివల్ల వారిలో జీర్ణశక్తి పెరుగుతుంది.
- పిల్లల శరీరం ఎప్పుడూ వెచ్చగా ఉండేటట్లు చూడాలి. దీనివల్ల వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.






చలికాలంలో వచ్చే వ్యాధులు

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

శరీరానికి.. బయట వాతావరణ పరిస్థితులకు అవినాభావ సంబంధం ఉంది. మనం పీల్చేగాలి స్వచ్ఛంగా ఉండగానే సరిపోదు.. అది నిర్ణీత ఉష్ణోగ్రతలో ఉండాలి. అతిగా చల్లబడినా, అతిగా వేడిగా ఉన్న ఇబ్బందే. ఇలాంటి పరిస్థితుల్లో శరీరంలో మార్పులుచోటు చేసుకుంటాయి. ప్రస్తుతం శీతాకాలంలో చలిగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ అతిశీతల గాలులను పీల్చితే పలు రోగాలు చుట్టుముడతాయి. అందువల్ల శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు వైద్యులు.



ప్రధాన రోగాలు...

ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్..

ఈ కాలంలో పిల్లలు, పెద్దలు అందరిలోనూ ప్రధానంగా కనిపించే సమస్య ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్. ఉదయం, సాయంత్రం పూట గాలి అతి చల్లగా ఉంటుంది. ఈ గాలి పీల్చినప్పుడు అంగటిలోని స్రావాలతో చర్య జరిగి దగ్గు రావడం, రొంపతో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వస్తాయి. అందువల్ల చల్లగాలి పీల్చకుండా అన్ని వేళలా ముక్కుకు గుడ్డ కట్టుకోవాలి. అస్తమా ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

చర్మం పగులుతుంది..

చలిగాలికి చర్మం ముడుచుకుపోతుంది. దీన్నే ఫ్రోస్‌బైట్ అంటారు. ఎంతో కష్టపడితే తప్ప చెమట పట్టదు. దీనివల్ల చర్మం సహజత్వాన్ని కోల్పోతుంది. కొందరి చర్మం పొలుసుబారుతుంది. తెల్లగా మారుతుంది. చర్మం డ్రై అయినందువల్ల ఎదురయ్యే సమస్యలు ఇవి. అందువల్ల చర్మం పొడిబారకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయోంజా, డెంగ్యూ..

శీతాకాలంలో ప్రధానంగా చుట్టుముట్టే రోగాలు స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయోంజా, డెంగ్యూనే. జ్వరం ఎక్కువరోజులు ఉండడం, ఒంటిపై దద్దుర్లు, కీళ్లనొప్పులు వంటిరోగ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. డెంగ్యూవల్ల ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉంది. తక్షణమే స్పందించకపోతే ప్రాణాలకే ప్రమాదం.



ఏడాదిలోపు పిల్లలు జాగ్రత్త..

ఏడాదిలోపు పిల్లలను జాగ్రత్తగా పెంచాలి. వీరి చర్మం అడుగున కొవ్వుపొరలు తక్కువగా ఉన్నందున ఎక్కువ చలిని తట్టుకోలేరు. అందువల్ల వారి శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధంగా ఉండేలా చూడాలి. రెండురోజులకు ఒకసారి గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. ఆరుబయట కాకుండా స్నానాల గదిలోనే స్నానం చేయించాలి. స్నానం చేసిన వెంటనే పొడివస్త్రంతో తుడవాలి. వెంటనే నూలు వస్త్రాలువేసి వాటిపై స్వెట్టర్లు వేయాలి. తలకు మంకీ క్యాప్, కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజ్‌లు వేయాలి. శరీరాన్ని టర్కీ టవల్ లేదా దళసరి వస్త్రంతో కప్పాలి. పడుకునేటప్పుడు బిడ్డను గట్టిగా ఆనుకుని తల్లి పడుకోవాలి.

వ్యాక్సిన్లు వేయించాలి..

స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయోంజాలు రాకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్లు వేయించాలి. అనారోగ్యం చేస్తే తక్షణం వైద్యుడిని సంప్రదించాలి. ప్రధానంగా జలుబు ఉంటే సాధారణ జలుబేనని అశ్రద్ధ చేయవద్దు. ఇది భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల్లో ఎదుగుదల, జ్ఞాపకశక్తి, జీర్ణశక్తి మందగిస్తాయి. పిల్లలకు గోరువెచ్చగా ఉన్న ఆహారమే తినిపించాలి. దోమలనుంచి రక్షణకు దోమతెరలు, రిఫరెంట్లు వాడాలి. చలికాలంలో ఆ హారం జీర్ణం కాదన్నది ఒట్టి భ్రమేనని పౌష్టికాహారం పెడితే పిల్లల్లో జీర్ణశక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నిస్తే రోగనిరోధశక్తి పెరుగుతుంది.

పిల్లలపై శ్రద్ధపెట్టాలి..

శీతాకాలంలో చిన్నపిల్లల పట్ల ఎక్కువ కేర్‌తీసుకోవాలి. ప్రధానంగా బిడ్డను శరీరానికి ఆనించుకుని తల్లి పడుకోవాలి. దీన్నే 'కంగారు మదర్ కేర్' అంటారు. ఒకరిశరీరం మరొకరికి తగలడం వల్ల వెచ్చదనం ఉత్పన్నమవుతుంది. దీనివల్ల ఇద్దరికి ఎంతో మేలు జరుగుతుంది. శిశువుకు తల్లివెచ్చదనం సోకడంతోపాటు చనుబాలుబాగా వస్తాయి. శిశువులో రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. పిల్లలను ఎట్టిపరిస్థితిలోనూ బయట తిప్పకూడదు. ఒక వేళ తీసుకెళ్లాల్సివస్తే చల్లగాలి ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తలు పాటించాలి.. డాక్టర్ చల్లగుల్ల రాకేష్



చలికాలంలో మంచు వల్ల గాలిలో క్రిములు తిష్టవేస్తాయి. అందుకే వాయుకాలుష్యం అధికంగా ఉంటుంది. ఈ పరిస్థితిల్లో బయటకు వెళ్లేప్పుడు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నారులకు వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. పొగ మంచులో తిప్పవద్దు. చలి తీవ్రత ఎక్కువ ఉంటే ప్రయాణం మానుకోవడం ఉత్తమం. శీతాకాలంలో ప్రత్యేకంగా ఆస్తమా ఉన్న రోగులు సాధ్యమైనంత వరకు సాయంత్రం వేళ బయటకు రాకుండా ఉండడం మంచిది. శ్వాసకోశ, చర్మ వ్యాధులు కూడా అధికంగా వచ్చే ప్రమాదం ఉంటుంది. అందువల్ల తగిన జాగ్రత్తలుపాటించాలి.

ఇవి తినండి..



వైరా: చలి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యలతోపాటు, శీతాకాలంలో ప్రత్యేకమైన ఆహారం తీసుకోవాలి. వీటి గురించి వైరా కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.హేమంతకుమార్, శాస్త్రవేత్త ఐ.జ్యోత్స్న సలహాలు, సూచనలు చేశారు.

ఉల్లి, తెల్ల ముల్లంగి, అల్లం: వీటిలో ఐసోథయాసైనెట్స్, ఇండోల్స్, ఫైటో కెమికెల్స్ అధికంగా ఉంటాయి. వీటిలో క్యాన్సర్‌ను నియంత్రించే కారకాలు ఉంటాయి. దీనిలో ఉండే గాఢమైన సువాసనలు ఆహారానికి రుచిని పెంచుతాయి.

కంద, బంగాళ దుంప: వీటిలో ఉండే అధిక పిండి పదార్థాలు శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. శరీరానికి వెచ్చదనం ఇస్తాయి.

ఆకుకూరలు: పాలకూర, తోటకూర, మెంతికూర, పుదీనా, కరివేపాకు, కొత్తిమీర మొదలగునవి. వీటిలో బీటా కెరోటిన్ మరియు విటమిన్ సీ అధికంగా ఉంటాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి ఇన్ఫెక్షన్‌లను రాకుండా అడ్డుకుంటాయి.

క్యారెట్: క్యారెట్‌ని హల్వా రూపంలో తీసుకోవడం ఉత్తమం. ఇది విటమిన్ ఏ మరియు యాంటి ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.

చిక్కుళ్లు: గోరు చిక్కుడు, చిక్కుడు, బఠాణిలో అధిక మాంసకృత్తులు ఉంటాయి. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుతాయి.

తాజా పండ్లు: బొప్పాయి, పైన్‌ఆపిల్, ఉసిరి వంటి వాటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

డ్రై ఫ్రూట్స్: ఖర్జూరాలను శీతాకాలంలో అధికంగా తినాలి. ఇవి తక్షణ శక్తిని అందించడమే కాకుండా.. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం విటమిన్లు కలిగి ఉంటాయి. వీటిని మిల్క్‌షేక్‌లలో కలిపి తీసుకోవచ్చు.

సుగంధ ద్రవ్యాలు: ఇంగువ, మిరియాలు, మెంతులు, సోంపు, ఆవాలు, పసుపు, జీలకర్ర. ఇవి శీతాకాలంలో వచ్చే ఎముకల నొప్పిని తగ్గించడంలో ముఖ్య పాత్ర వహిస్తాయి.



అటవీ పంట సంగతేంటి..?

- తునికాకు టెండర్ల నిర్వహణలో జాప్యం
- ప్రతి ఏటా డిసెంబరులోనే పూర్తి
- అభయారణ్యంలో సేకరణపై సర్కారు నిషేధం
- మిగిలిన ప్రాంతాల్లోని ఏజెన్సీవాసుల్లో ఆందోళన



తునికాకు సేకరిస్తున్న దృశ్యం(ఫైల్)

పాల్వంచ రూరల్, జనవరి 3: గిరిజనులు వేసవి పంటగా భావించే తునికాకు సేకరణ విషయం ఎటూ తేలలేదు. ప్రతీ ఏడాది డిసెంబర్‌లోనే టెండర్లు పూర్తిచేసే అధికారులు.. ఈ సారి ఇప్పటి వరకూ నిర్వహించలేదు. గత సంవత్సరం డిసెంబర్ చివరిలోనే రెండు దఫాలుగా టెండర్లు నిర్వహించారు. ఇప్పుడు కనీసం టెండర్ల షెడ్యూల్ కూడా విడుదల చేయలేదు. మరోవైపు.. అభయారణ్య పరిధిలోని వన్యమృగ సంరక్షణ ప్రాంతంలో తునికాకు సేకరణ నిషేధించడం.. మిగతా ప్రాంతాలలో ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టకపోవడంతో ఏజెన్సీ ప్రజలు నిరాశ చెందుతున్నారు.


లక్ష మందికిపైగా జీవనోపాధి..

తునికాకు సేకరిస్తూ ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు లక్ష మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు. భద్రాచలం నార్త్, పాల్వంచ అటవీశాఖ, కొత్తగూడెం అటవీశాఖ డివిజన్, ఖమ్మం డివిజన్‌లలో ప్రధానంగా ఆకుసేకరిస్తున్నారు. ప్రతీఏటా డిసెంబర్‌లో టెండర్ల షెడ్యూల్ విడుదల చేసేవారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత కాంట్రాక్టర్లు ఫిబ్రవరి, మార్చి నెలలో మోడెం కొట్టే పనులు పూర్తి చేసేవారు. ఆ వెంటనే ఏప్రిల్, మే నెలలో ఆకుసేకరణ చేస్తుంటారు. నాలుగు డివిజన్‌లలో సుమారు లక్ష 20వేల మంది తునికాకు కార్మికులు ఈ పనిపై ఆధారపడి జీవనోపాధి పొందుతుంటారు.

నిర్ధారించని ధర..

గత సంవత్సరం ఉమ్మడి జిల్లాలో 90వేల 200స్టాండర్డు బ్యాగుల ఆకును సేకరించేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకొని.. పూర్తి చేశారు. ఈ ఏడాది డివిజన్ల వారీగా ఆకు సేకరించే లక్ష్యం కూడా అంచనా వేయలేదు. ఒక స్టాండర్డు బ్యాగు ధరను కూడా అధికారులు నిర్ధారించలేదని తెలిసింది. 2016-2017లో ఒక స్టాండర్డు బ్యాగు ధర రూ.4,500 నుంచి 6వేల వరకు నిర్ణయించారు. ఆ మేరకు ఆకు సేకరణ చేశారు. భద్రాచలం, పాల్వంచ డివిజన్‌లలో నాణ్యతమైన ఆకు ఉండటంతో.. ఇక్కడ ఒక స్టాండర్డు బ్యాగు తునికాకు ధర రూ.6వేలు పలుకుతుండగా.. మిగతా ప్రాంతాలలో రూ.4,500 వరకు ఉంటుంది. అయితే.. ఈ సారి ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో.. ఏజెన్సీ ప్రాంత ప్రజలు నిరాశ చెందుతున్నారు. వన్యమృగ సంరక్షణ పరిధిలో తునికాకు సేకరణను ప్రభుత్వం నిలిపేయడంతో కిన్నెరసాని అభయారణ్య ప్రాంతంలోని యానంబైలు, రేగళ్ల, చాతకొండ, మైళ్లవరం, పాల్వంచ ప్రాంతాలలోని ప్రజలకు జీవనోపాధి సమస్య ఎదురుకానుంది. మిగిలిన ప్రాంతాల్లోనూ ఇప్పటి వరకూ టెండర్ల ప్రక్రియ జరగకపోవడంతో వారిలోనూ ఆందోళన నెలకొంది. అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణ క్రమేపి తగ్గుతోందని, నాణ్యమైన ఆకు రావడం లేదని, కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా.. ప్రభుత్వం వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అంధుల బంధువయా..





అంధులు చూడటమే అసాధ్యం. అలాంటిది చదవడం? దాన్ని గుర్తుంచుకొని రాయడం..?? ప్రతిభ చాటుకొని.. అడ్డంకులు దాటుకొని కొలువులు చేయడం..??? యస్.. అసాధ్యం సుసాధ్యమైంది! అంధుల బంధువు.. వారిలో ఒకరైన లూయీ ప్రత్యేకంగా ఓ లిపిని సృష్టించారు. తనదైన చరిత్రను కూడా సృష్టించారు. నేడు ఆయన జయంతి సందర్భంగా 'బ్రెయిల్ లిపి'పై ఓ కథనం...

- ఖమ్మం సంక్షేమ విభాగం

- బ్రెయిలీ లిపి సృష్టికర్త.. చూపులేని వారికి అక్షర ప్రదాత
- లూయిస్‌ను స్మరించుకుంటున్న దివ్యాంగులు
- నేడు లూయీ బ్రెయిల్ జయంతి

అంధుల జీవితాల్లో వెలుగు..

ప్రపంచ వ్యాప్తంగా అంధకారంలో ఉన్న చూపులేనివారి జీవితాల్లో వెలుగులు నింపి, ఆంధుల అక్షర ప్రదాతగా నిలిచారు లూయి బ్రెయిల్. 1809లో పారిస్‌లో జనవరి 4న మానిక్‌భారన్, సైమన్ అనే దంపతులకు లూయి జన్మించారు. అయితే.. ఐదేళ్ల వయసులో గుర్రాలకు తండ్రి జీన్స్ తయారు చేస్తున్న క్రమంలో కత్తితో బ్రెయిల్ ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆ కత్తి కంటికి తగిలి ఒక కన్ను పోయింది. ఆ తర్వాత క్రమంలో అనారోగ్యంతో మరో కంటి చూపు సైతం పోయింది. అయితే.. తాను ఎలాగైనా చదువుకోవాలని తండ్రి వద్ద పట్టుబట్టడంతో.. బ్రెయిల్ తండ్రి పుస్తకంలోని అక్షరాలను ఒక చెక్కపై మేకులతో కొట్టేవాడు. వాటిని బ్రెయిల్ చేతితో స్పర్శించి, అక్షరాలను గుర్తించేవాడు. ఇలా చదువుకున్న బ్రెఇయల్.. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులను ఆశ్చర్యపరిచేవాడు.

12గుర్తులతో లిపి..

అంధులైన విద్యార్థులకు వృత్తి శిక్షణ సందర్భంగా తనకున్న అవగాహనతో 1784లో బ్రెయిల్ అంధుల లిపిని ప్రారంభించారు. రాగి రేకులపై నాడు అక్షరాలను నేర్చుకునే వారు. ఉబ్బెత్తుగా ఉండే అక్షరాలను రూపొందించటం ద్వారా.. అంధులు చదువు నేర్చుకోవచ్చని బ్రెయిల్ ప్రారంభించారు. నాడు సైనికులు యుద్ధంలో అనుసరించే సైగల్లో కొన్ని తీసుకొని 12 గుర్తులతో అంధుల లిపిని బ్రెయిల్ రూపొందించారు. తాను చదువుకున్న పాఠశాలలోనే.. తన 17వ ఏట ఉపాధ్యాయుడిగా మారాడు. బ్రెయిల్ లిపిలో తానే మార్పులు చేశారు. లెక్కలు వేసేందుకు, సంగీతాన్ని నేర్చుకునేందుకు అంధులకు అవకాశం కలగాలని.. 1829లో అంధుల లిపి పుస్తకాన్ని బ్రెయిల్ రూపొందించి ప్రచురించారు. అలా.. ఆయన రూపొందించిన లిపికి బ్రెయిల్ పేరు పెట్టి, 'బ్రెయిలీ లిపి'గా పిలుస్తున్నారు. 1852లో క్షయ వ్యాధితో బ్రెయిల్ మరణించారు.

ఉమ్మడి జిల్లాలో 5,610 మంది అంధులు గుర్తింపు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5,610 మంది అంధులను ఇప్పటి వరకు ప్రభుత్వశాఖల అధికారులు గుర్తించారు. వీరిలో ఖమ్మం జిల్లాలో 2,813 మంది భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో 2,797 మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధుల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే అంధ విద్యార్థులకు రూ.700 ఉపకార వేతనాలు, 6నుంచి 8వ తరగతి వరకు రూ.వెయ్యి, తొమ్మిది, పదో తరగతి వారికి రూ.1,820, ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ఏడాదికి రూ.4,200లను ప్రభుత్వం అందజేస్తోంది. డిగ్రీ పైన చదివే విద్యార్థులకు జావా సాఫ్ట్‌వేర్‌తో కూడిన ల్యాప్‌టాప్‌లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. 40శాతం పైగా అంధత్వం ఉన్న వారికి ఉచిత బస్సు పాస్‌లను, ఆసరా పథకం ద్వారా ప్రతినెలా పింఛన్లు ఇస్తున్నారు. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తోంది. తాజాగా.. అంధుల కోసం ఎలక్ట్రానిక్ కర్రలను ప్రభుత్వం అందిస్తోంది.

కొత్తగూడెం

ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన 10మందిపై కేసు

కొత్తగూడెం క్రైం, జనవరి 3: కొత్తగూడెం డీఎస్పీ ఎస్‌ఎం.అలీ ఆధ్వర్యంలో పట్టణంలోని సూపర్‌బజార్ సెంటర్, ఎంజీ.రోడ్డు, పెద్దబజార్, చిన్నబజార్, లేపాక్షిరోడ్‌లో ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన వారిని 10మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ రామకృష్ణ బుధవారం తెలిపారు. వారిని స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించి, కోర్టులో హాజరుపరిచాన్నారు. మళ్లీ ఇలా చేస్తే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి సదరు వ్యక్తుల వస్తువులను జప్తు చేస్తామన్నారు.

శ్మశానవాటిక.. జీవిత ప్రయాణంలో చివరి మజిలీ.. భౌతికకాయాన్ని చివరిసారిగా చూసుకునే ఆఖరి ప్రదేశం.. కానీ అక్కడి దాకా వెళ్లాలంటే.. వెళ్లలేని పరిస్థితులు.. సరైన రూపురేఖలు లేక, నడిచేందుకు దారిలేక, చూసేందుకు ఓ ఆకారం లేక.. అస్తవ్యస్తంగా ఉంటాయి. శ్మశాన వాటికల్లో ముళ్లకంపలు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తుండడంతో వాటిల్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇక వర్షాకాలంలో అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితే వస్తే.. ఆ ఇబ్బందులు, కష్టాలు పగవాడికి కూడా వద్దనేలా ఉంటాయి. ఈ పరిస్థితులను గమనించిన కేంద్ర ప్రభుత్వం శ్మశాన వాటికల్లో కనీస వసతులు కల్పించాలని సంకల్పించి, వాటి అభివృద్ధిని ఉపాధిహామీలో చేర్చింది. ఈ నిర్ణయంతో పలు శ్మశానవాటికల రూపు రేఖలు మారనున్నాయి.

శ్మశానవాటికలకు మహర్దశ

- ఉపాధి నిధులతో అభివృద్ధి
- పది వాటికల్లో వసతులకు రూ. కోటి మంజూరు
- రెండు,మూడు రోజుల్లో పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

జూలూరుపాడు, డిసెంబరు 29: శ్మశానవాటికల్లోకి ప్రవేశించడానికి వీలులేని విధంగా ముళ్ల కంపలు, అడుగడుక్కి అడ్డంగా పిచ్చిమొక్కలు పెరిగి... సరైన దారి కూడా లేని పరిస్థితులున్నాయి. వాటన్నింటినీ తొలిగించి, అవసరమైన అన్ని వసతులను కల్పించి, పచ్చదనాన్ని పెంపొందించే విధంగా శ్మశాన వాటికలను తీర్చిదిద్దనున్నారు. ఇక మీదట శ్మశానవాటికలు ఆహ్లాదకరవాతావరణంలో కనిపించనున్నాయి. మండలంలోని జూలూరుపాడు, గుండెపుడి, వినోభానగర్, అనంతారం, కాకర్ల, బేతాళపాడు, మాచినేనిపేటతండా, కరివారిగూడెం, పాపకొల్లు, పడమటనర్సాపురం తదితర గ్రామాల శ్మశాన వాటికల్లో సౌకర్యాలు కల్పించేందుకై ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు మంజూరు చేసింది. ఒక్కొక్క వాటికకు రూ.10 లక్షల చొప్పున కేటాయించారు. మొత్తం 10 స్మశాన వాటికలకు గాను రూ కోటి నిధులు మంజూరయ్యాయి.

ఉపాధి నిధులతో అభివృద్ధి...

శ్మశాన వాటికల్లో ఉపాధిహామీ పథకం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వీటిని అభ్రిద్ధిచేసే ప్రక్రియలో భాగంగా ప్రతి శ్మశాన వాటికలో మృతదేహాల ఖననానికి అవసరమైన కాంక్రిట్ నిర్మాణం, కర్మ కాండలు నిర్వహించేందుకు ప్లాట్‌ఫాంలు , రెండు షెడ్లు సహా ఒక విశ్రాంతి గది, ఒక గేటు నిర్మిస్తారు. పూల మొక్కల పెంపకం, విద్యుత్ దీపాలు, తాగు నీటి వసతి తదితర సౌకర్యాలను కల్పిస్తారు.


జూలూరుపాడులోని శ్మశానవాటిక

- శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి నిధులను విడుదల చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులు తొలిగిపోతాయం టున్నారు. త్వరతగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పనులు ప్రారంభిస్తాం: షేక్ జమీర్‌పాషా, ఈజీఎస్ మండల ఏపీవో

మండలంలోని 10 శ్మశాన వాటికల్లో చేపట్టే పనుల కోసం ఇప్పటికే ఆయా పంచాయతీల తీర్మాణాలను తీసుకున్నాం. పంచాయతీ సర్పంచ్‌లు తీర్మానం చేసి సూచించిన వ్యక్తులకు పనులను అప్పగిస్తాం. ఈ వారంలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాల్వంచ టౌన్, జనవరి 3: పాల్వంచలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ బోయపాటి నరేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత సంజయ్‌నగర్, పాలకోయతండా, మంచికంటినగర్, శేఖరంబంజర, సోనియా నగర్ ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు

సుజాతనగర్, జనవరి 3: ఎదుళ్లవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ యజమాని కన్నోజు కోటేశ్వరరావుపై కేసు నమోదు చేశారు. తమకందిన సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వెళ్లగా సుజాతనగర్ హరిజనవాడ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తుండాన్ని గమనించి పట్టుకున్నామని ఎస్సై రతీష్ తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

కేటీపీఎస్ బాయిలర్ లైటప్‌కు ఏర్పాట్లు

- రెండురోజుల్లో నిర్మాణ ప్రదేశానికి జనరేటర్
- పరిశీలించిన డైరెక్టర్ రాధాకృష్ణ

పాల్వంచ,జనవరి3: కేటీపీఎస్‌కు అనుబంధంగా రూ5,290కోట్ల వ్యయంతో 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్న సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ ఏడోదశ బాయిలర్ లైటప్‌కు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. 15న బాయిలర్‌ను విజయవంతంగా లైటప్ చేసి అనంతరం జనరేటర్ పనులు చేపట్టాలని అధికారులు కృషిచేస్తున్నారు. మకరసంక్రాంతి రోజున బాయిలర్ లైటప్ చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌నుంచి సుమారు రూ 40కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన టర్బో జనరేటర్ రెండు రోజుల్లో కేటీపీఎస్ ఏడోదశ నిర్మాణ ప్రదేశానికి చేరుకోనుంది. కొత్తగూడెం వరకు చేరుకున్న జనరేటర్ జాతీయ రహదారి మరమ్మతుల కారణంగా జాప్యం జరిగింది. విద్యుత్ ఉత్పత్తిలో ప్రధాన భాగాలయిన జనరేటర్, బాయిలర్‌ల నిర్మాణ ప్రక్రియ వేగంగా జరుగుతున్న నేపధ్యంలో తెలంగాణ జెన్కో ప్రాజెక్టు డైరెక్టర్ సీ రాధాకృష్ణ కేటీపీఎస్‌లోనే మకాం వేసి పనులను పరిశీలిస్తున్నారు. తెలంగాణ జెన్‌కో సివిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ సైతం గురువారం కేటీపీఎస్‌కు రానున్నారు.


ఏడోదశ పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్

నిత్యావసరాలు, దుస్తుల పంపిణీ

- రూ.75 వేల సామగ్రి అందజేత

కొత్తగూడెం సాంస్కృతికం, జనవరి 3: కొత్తగూడెం క్లబ్ ఆవరణ లో అయితా రాజశేఖర్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, పేదలకు సుమారు రూ.75 వేల విలువ చేసే దిండ్లు, దుప్పట్లు, నిత్యావసరాలను బుధవారం ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షుడు కోనేరు పూర్ణచందర్‌రావు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ పల్లపోతు వాసు మాట్లాడుతూ అయితా రాజశేఖర్ దంపతులు తమ షష్టిపూర్తిని పురస్కరించుకుని ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద వారికి తమ చేతనైన సహాయం చేసేందుకు ముందుకు రావడం, వారికి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని తమ వంతు సహాయ సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్రటరి గుండ్రా శ్రీనివాస్, ఆర్యవైశ్య తెలంగాణ రాష్ట్ర మహాసభ కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదుమూరి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్యసత్రం అధ్యక్షుడు కంభంపాటి రమేష్, వాసవీక్లబ్ బాధ్యుడు పేరాల వీరభద్రం, పల్లపోతు రమేష్, జి. అచ్యుతం, టి.అనంతం, ఫణి, లగడపాటి రమేష్, గుండపనేని సతీష్, వి.శ్రీను, కొత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగులకు నిత్యాసరుకులు, దిండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాజశేఖర్ దంపతులు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఎంసీఏ
- పూర్ణ: ఏ పిల్లగాడ..
- పరమేశ్వరి: ఒక్కక్షణం
- విశ్వరూప: టూ కంట్రీస్
- మహేశ్వరి: హలో

పాల్వంచ

- వెంకటేశ్వర ఎంసీఏ
- వేణుగోపాల్ ఒక్కక్షణం..
- శాంతి టూ కంట్రీస్

ప్రధాన ఆసుపత్రి

**సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
గురువారం డ్యూటీ డాక్టర్
విజయకుమార్**

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 3న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 10 న సిలిండర్ అందజేస్తారు.

**గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365**

రైతు బజార్ ధరలు

కిలో, రూపాయల్లో..

టమోట-10,పచ్చిమిర్చి-30,వంకాయ-20, బెండకాయ-35, కాకరకాయ-40,బోడ కాకరకాయ-60, బీరకాయ-50, దొండకాయ-30, చిక్కుళ్లు కాయలు-50, దోసకాయ-25, మసాల వంకాయ- 25, సోరకాయ ఒకటి రూ.15, పొట్లకాయ ఒక్కటి రూ.15, క్యాబేజీ-40, ఉల్లిగడ్డలు (రైతుబజారులో) రూ. 50, గోరుచిక్కుళ్లు - 35, చామగడ్డ-50, అలుగడ్డ- 20, క్యారెట్ - 60, క్యాప్సికమ్-70, తెల్ల వంకాయ-30,కంచ కాకర రూ.50, తోటకూర-5, కోతిమీర, పుదినాకట్ట ఒక్కటి10,పాలకూరకట్ట-5,చుక్కకూరకట్ట -5,బచ్చల కూరకట్ట-5,అరటికాయ-8

సత్ప్రవర్తన ఉంటే రౌడీషీట్లను తొలగిస్తాం: సీఐ

కొత్తగూడెం క్రైం, జనవరి 3: సత్ప్రవర్తన ఉంటే రౌడీషీట్లను తొలగిస్తామని సీఐ కుమారస్వామి తెలిపారు.వన్‌టౌన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను బుధవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, కౌన్సెలింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులకు సహకరించాలన్నారు. కష్టపడి పని చేసుకుని కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీషీట్లను తొలగించేందుకు ఉన్నతాధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు.

అవీ..ఇవీ..



గ్రామసభలో అధికారులు పాల్గొనాలి

చుంచుపల్లి, జనవరి 3: గ్రామ సభల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని, చుంచుపల్లి సర్పంచ్ బానోతు లక్ష్మీగోవింద అన్నారు. చుంచుపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆదర్శంగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి పంచాయతీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ అరుణ్ గౌడ్, ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళీ, ఎంపీటీసీ సభ్యుడు దుర్గరాశి వెంకన్న, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న ఈఓ బూడిద అరుణ్‌గౌడ్‌ను పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



పహాణీలో తప్పులను సరిచేయండి

జూలూరుపాడు, జనవరి3: మండలంలోని పాపకొల్లు పంచాయతీ పరిధిలోని రాజారావుపేట గ్రామానికి చెందిన పహాణీలో పట్టాదారుల కాలంలో కొందరు రైతుల పేర్లు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని బుధవారం తహసీల్దార్ జక్కని స్వర్ణను ఆ గ్రామ రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1975వ సంవత్సరం నుంచి పహాణీలో పట్టాదారుల పేర్లు తప్పుల తడకగానే ఉన్నాయన్నారు. సర్వే నెంబరు 708, 709లలో సుమారు 30 మంది రైతులకు సంబంధించి 18.30 ఎకరాల భూమి ఉందని, దానికి సంబంధించి పట్టాదారులు ఒకరైతే మరొకరి పేర్లు ఉన్నాయని, వాటిని సరి చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ పహాణీలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.


సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


పాల్వంచలో పూలే జయంతి వేడుకలు


బీజేపీ ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ

సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్ర పుటల్లోకెక్కిన సావిత్రిబాయి పూలే చరిత్రను అందరూ చదువు కోవాలని, ఇంటినే పాఠశాలగా మార్చిన ఘనత సావిత్రిబాయి పూలేదని వక్తలు కొని యాడారు. కొత్తగూడెం, పాల్వంచలో జరిగిన జయంతి వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కొత్తగూడెంపోస్టాఫీస్ సెంటర్, జనవరి3: పీడిత వర్గాల బాలికల విద్య కోసం 1848లో పూణె నగరంలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన ఘనత సావిత్రి బాయి పూలేకే దక్కుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు యెర్రా కామేష్ తెలిపారు. బూడిదగడ్డలో జరిగిన కార్యక్రమంలో పూల చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు వంగా రవి శంకర్, మల్లేష్, ఆదిమూల రాములు, నాగుల రవి కుమార్, కందుల విష్ణువర్ధన్, రావుల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ సభ్యులు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు, సంబా సురేందర్, బండిరాజుగౌడ్, కురిమెళ్ల శంకర్, తోక చిచ్చురాజు, ఇంద్రాల దుర్గయ్య, ఇంద్రాల శ్రీను పాల్గొన్నారు.
- జ్యోతిరావుపూలే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల హన్మంతరావు నాయకులు గడ్డం రాజన్న, మాడిశెట్టి సారంగపాణి, వేముల వాణి, వేల్పుల రాజమౌళి, వైవీ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- దేశంలో ఉన్న మహిళలకు, దళితులకు అక్షరాభ్యాసం తప్పనిసరి చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం రామవరం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. పట్టణాధ్యక్షులు ఎంఎ. రజాక్, కొత్తగూడెం జడ్పీటీసీ సభ్యుడు గిడ్ల పరంజ్యోతిరావు, నాయకులు కాసుల వెంకట్, గౌస్, అన్వర్‌పాషా, సకినాల వెంకన్న, బిక్షపతి, గడ్డం రాజశేఖర్, తిరుపతి యాదవ్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
- సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుక లను సీతంపేట బంజర ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గుణిరాం, ఉపాధ్యాయురాలు స్వరూప భవాని, శ్రీరాములు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ మంగ్యా పాల్గొన్నారు.

పాల్వంచ: ప్రతి మహిళ సావిత్రి బాయిపూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. స్వేరోస్, జిల్లా మహిళ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఈ సంజీవయ్య, స్వేరోస్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు రాజేశ్వరి, గార్ల వీరబాబు, వసంత,ఇనుపనూరి కుమార్, రాంబాబు, వీరయ్య, హరిబాబు, శ్రీనివాస్, నాగరాజు, శేషు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్: పాల్వంచ గురుకులం కళాశాలలో జరిగిన వేడుకల్లో జిల్లా కళాశాలల నోడల్ అధికారి సావిత్రి , ప్రముఖ రచయిత రామంచంద్ర, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కె.రంగారావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: జూలూరుపాడులో ఏఐఎస్ఎఫ్‌ధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు సుమన్, రవి, చక్రి, చంటి, చందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక విజయం ఏఐటీయూసీదే: కూనంనేని

కొత్తగూడెం టౌన్, జనవరి 3: అక్టోబర్‌లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో నైతిక విజయం ఏఐటీయూసీదేనని, మున్ముందు ఆత్మవిశ్వాసంతో పనిచేస్తూ యూనియన్‌ను, పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి ఇచ్చినహామీలు నీటి మూటలేనన్నారు. యూనియన్ నాయకులు వై. గట్టయ్య, వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.... సీఎం హామీల అమలుకు రాజీలేని పోరాటాలు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య, దమ్మాలపాటి శేషయ్య, నామా వెంకటేశ్వరరావు, సాయిలు, సత్యనారాయణ, బందెల నర్సయ్య, వంగా వెంకట్, రాంగోపాల్, డి.రాజారాం పాల్గొన్నారు.

బహిరంగ విసర్జన నివారణకు చర్యలు

జూలూరుపాడు, జనవరి3: పాపకొల్లు పంచాయతీ పరిధిలోని బచ్చలకోయగూడెంలో అధికారులు పర్యటించి, బహిరంగ మలవిసర్జన చేయకూడదంటూ ప్రచారం చేసి పాఠశాల విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని ఎంపీడీవో భారతీ సూచించారు. పాఠశాలకు వెళ్లే మార్గంలో ఇరువైపులా జరుగుతున్న బహిరంగమల విసర్జనను అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగూల్‌మీరా బుధవారం అందించిన వినతికి ఆమె స్పందించారు. రహదారి ప్రక్కనే చెత్త, చెదారం, జంతుకళేబరాలనుపడేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి ఆందోళన

8 **రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్**

కొత్తగూడెం (కలెక్టరెట్), జనవరి3: భద్రాద్రి గ్రామ కార్యదర్శుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించకుంటే జిల్లావ్యాప్తంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కమిటీ అధ్యక్షులు జలసూత్రం భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఉత్తర్వులను తహసీల్దార్లు బేఖాతరు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు, అధికారులకు వారధిగా ఉన్న వీఆర్వోలపట్ల పట్ల కొందరు తహసీల్దార్లు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వీఆర్‌వోల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళ ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా 22 తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేందర్, బానోతు సింగ్ లాల్, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘం నూతన కమిటీ బుధవారం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా జలసూత్రం భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి అట్టం లక్ష్మణ్‌రావు, కోశాధికారి కళ్లూరి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు సున్నం రామారావు, కాక శ్రీను, పాయం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలో రిలయన్స్ జ్యూయలరీస్ ప్రదర్శన

ఇల్లెందుటౌన్,జనవరి3: ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీ సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో బుధవారం రిలయన్స్ జ్యూయలరీస్ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గౌరీశంకర్, సిబ్బంది కుమార్, లక్ష్మణ్, ఫరీద్, మునిసిపల్ కౌన్సిలర్ కమల్‌కోరి పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న రమ

బిల్లులు ఎప్పుడిస్తారో..?

- ఇందిరమ్మ లబ్ధిదారులకు అందని బిల్లులు
- అప్పులతో ఇబ్బందులు పడుతున్న పేదలు
- గోస పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇల్లెందురూరల్, జనవరి3: ఉమ్మడి రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆవాసం కల్పించేందుకు 'ఇందిరమ్మ' గృహాలను మంజూరు చేసింది. అయితే పేదలు నానా కష్టాలు పడి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకున్నారు. కానీ వారికి ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు అప్పులతో నానా అవస్థలు పడుతున్నారు. తమకు బిల్లులు చెల్లించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా.. ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంవత్సరాలుగా.. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారని ఇందిరమ్మ లబ్ధిదారులు వాపోతున్నారు.

1,367ఇళ్లకు చెల్లించని బిల్లులు

ఇల్లెందు మండలంలో 1367 ఇందిరమ్మ గృహాలకు బిల్లులు రావాల్సి ఉంది. వాటిలో 402 గృహాలు పూర్తవ్వగా.. 450 స్లాబ్ లెవెల్, 207 గృహాలు సన్‌సైడ్, బేస్‌మెంట్ లెవెల్ పూర్తయ్యాయి. అప్పట్లో మంజూరైన 308 ఇందిరమ్మ గృహాలను ప్రారంభించనేలేదు.



నిర్మాణం పూర్తయిన బిల్లు రాని ఇల్లు

పంచాయతీల వారీగా.. చల్లసముద్రం పంచాయతీలో 179, రొంపేడ్‌లో 439, కొమరారంలో 73, మాణిక్యారంలో 79, పోలారంలో 88, మర్రిగూడెంలో 68, రాఘబోయినగూడెంలో 85, సుదిమళ్లలో 355, ఇల్లెందు పట్టణంలో ఒక గృహానికి ఇందిరమ్మ పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. దీనిపై రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ, పంచాయతీరాజ్ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. అర్హులందరికీ బిల్లులు ఇస్తామని ప్రభుత్వం హామీఇచ్చి నెలలు గడుస్తున్నా పురోగతి లేదు.



సగంలో ఆగిపోయిన ఇంటి నిర్మాణం

కార్యాలయాల చుట్టూ.. లబ్ధిదారులు

పూర్తయిన ఇందిరమ్మ గృహాల బిల్లుల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తూ లబ్ధిదారులు ప్రతిరోజు తహసీల్దార్, మూసివున్న గృహ నిర్మాణశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునేవారే కరువయ్యారు. ప్రభుత్వం గృహ నిర్మాణశాఖను రద్దుచేసి అధికారులను ఇతర శాఖలోకి బదిలీ చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు దిక్కుదిశాన లేకుండా పోయింది. ఇల్లెందులోని గృహ నిర్మాణశాఖ డీఈ, ఏఈ కార్యాలయాలను ఎత్తివేయడంతో లబ్ధిదారులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. తమకు సంబంధం లేదని.. జిల్లా కేంద్రానికి వెళ్లండంటూ అధికారులు ఈసడించుకుంటున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు జిల్లాలో ఏ కార్యాలయానికి వెళ్లాలో, బిల్లులు ఎవరిని అడగాలో తెలియడం లేదని ఆవేదన పడుతున్నారు. కనపడ్డ ప్రతి అధికారిని, ప్రజాప్రతినిధులను బిల్లులు ఇప్పించమంటూ మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ లబ్ధిదారుల కష్టాలను తీర్చాలని, బిల్లులను చెల్లించాలని వేడుకుంటున్నారు.

చుట్టూ తిరుగుతున్నాం

దాట్ల యశోద(లబ్ధిదారు)



ప్రభుత్వం మంజూరు చేసిందని ఇల్లు కట్టుకుంటే తీరా.. అప్పులు మిగిలాయి. అప్పులు తీర్చలేక ఇబ్బందులుపడుతున్నాం. మూడేళ్లుగా బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. ప్రభుత్వం కనికరించి బిల్లులు మంజూరు చేయాలని వేడుకుంటున్నాం.

అప్పు చేసి ఇల్లు కట్టా

సూర్ణపాక రాములమ్మ(లబ్ధిదారు)



ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని సంతోషించా. అప్పుచేసి కష్టపడి ఇల్లు కట్టుకుంటే బిల్లు వస్తుందని ఆశ పడ్డా. తీరా.. బిల్లే మంజూరుకాలేదు. మూడేళ్లవుతున్నా.. చేతికి బిల్లులు అందలేదు. అప్పులోల్లు ఇబ్బందులు పెడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు.

ప్రభుత్వానికి నివేదించాం

తహసీల్దార్ శ్రీనివాసులు



ప్రభుత్వ ఆదేశాలతో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, భవనాల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పంచాయతీలు, పట్టణంలో ఇప్పటికే సర్వే పూర్తిచేశాం. అర్హులకు ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరవుతాయి.

మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఇల్లెందు,జనవరి3: రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పురపాలక, ఐటీశాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు, టీఆర్ఎస్ జిల్లా నేత మడతవెంకట్‌గౌడ్‌లుస్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రుల నివాస గృహాలకు స్వయంగా వెళ్లి నూతన సంవత్సరంలో ఇల్లెందు నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమైన ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.



తుమ్మల నాగేశ్వరావుతో ఎమ్మెల్యే

పిడమర్తితోనే ఎస్సీ వర్గీకరణ

మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్

ఇల్లెందురూరల్,జనవరి3: తెలంగాణ ఉద్యమ నేత, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి నాయకత్వంలోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కోడారి ధీరన్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 23 ఏళ్లుగా మాదిగ ఉద్యమం పేరుతో కొంత మంది నాయకులు స్వార్థ రాజకీయాలకు వాడుకున్నారన్నారు. మన రాష్ట్రంలో మన వాట అనే నినాదంతో మలిదశ మాదిగ ఉద్యమానికి పిడమర్తి రవి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని మూడు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాడుతున్నారన్నారు. ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించి జనాభా ధామాషా ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మూడు సంవత్సరాలుగా అలుపెరుగని ఉద్యమాలను నడిపిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా 6న కలెక్టరేట్, 7న ఆర్డీవో, 8న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్యాం మాదిగ, గద్దల నాగేశ్వర్‌రావు, కే. రామారావు, తిరుమలరావు, గాదెపాక సాయి, ముత్యాల శ్రీను, వెంకన్న, చంద్రశేఖర్, రాజేష్, కళ్యాణ్, మురళి, కోటయ్య, శ్రీకాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధీరన్

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ రమ



టేకులపల్లిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

ఇల్లెందుటౌన్,జనవరి3: సాంఘీక అసమానతలను రూపుమాపేందుకు ఉపాధ్యాయురాలిగా సావిత్రీ బాయిపూలే ఎంతో కృషి చేశారని మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ పేర్కొన్నారు. బుధవారం ఇల్లెందులో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాల ఆధ్వర్యంలో 24 ఏరియా నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సింగరేణి హైస్కూల్‌లో సావిత్రీ బాయి జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. నిర్మలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేకులపల్లి:మండలంలో బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ సావిత్రీ బాయిను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, జాతీయ మహిళా ఉపాధ్యాయ వేదిక జిల్లా కన్వీనర్ జానకీ, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మీ, టీపీటీఎఫ్ నాయకురాలు సుమలత, ఏటీఎఫ్ నాయకురాలు రామకోటేశ్వరి, జిల్లా కిషోర్‌సింగ్, రామకృష్ణరాజు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లెందురూరల్,జనవరి3: సాగుకు నిరంతర విద్యుత్ అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడయ్యారని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తాటి భిక్షం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొమరారం గ్రామంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. టీఆర్ఎస్ నాయకులు లాకావత్ దేవీలాల్‌నాయక్, అజ్మీరభావ్‌సింగ్, సూర్ణపాక సత్యనారాయణ, మంచె రమేష్, ఐలు నారాయణ, పేరుమళ్ల కృష్ణయ్య, తూర్పాటి కనకయ్య, భట్టు లింగయ్య, నాగార్జున మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

గద్దెలపై దేవతామూర్తుల ప్రతిష్ఠ

టేకులపల్లి, జనవరి 3: మండలంలోని బోడు గ్రామం గుట్టలచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన గద్దెలపై బుధవారం గిరిజన దేవతా మూర్తులు సమ్మక్క-సారక్కలను పూజారి కుంజా సోమయ్య ప్రతిష్టించారు. గ్రామస్థులు మేళతాళాలతో దేవతా మూర్తులను ఊరేగింపుగా గద్దెల వద్దకు తీసుకెళ్లి ప్రతిష్టించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



సమ్మక్క- సారక్క అమ్మవార్లను గద్దెలపై ప్రతిష్ఠిస్తున్న గిరిజనులు

'గౌడ కులస్థులకు ఎస్టీ ధ్రువ పత్రాలివ్వాలి'

టేకులపల్లి, జనవరి3: మన్యం ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్థులకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని బుధవారం ఆ సంఘం మండల కమిటీ తహసీల్దార్ అంజంరాజుకు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్రా సర్వేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టికల్ 342 ప్రకారం గౌడ కులస్థులను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు.